తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శనివారం

23 మే 2026

సంపుటి 03

సంచిక 223

పేజీలు 8

వెల రూ. 5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com




పోక్సో కేసులో ప్రభుత్వ వైఖరిపై

## కేటీఆర్ తీవ్ర విమర్శలు

**నిందితుడిని తొమ్మిది రోజుల పాటు కాపాడారని ఆరోపణలు**

**ఆడబిడ్డకు న్యాయం జరగలేదని మండిపాటు**

హైదరాబాద్, మే 22 : పోక్సో కేసులో నిందితుడిని తొమ్మిది రోజుల పాటు దాచి ఉంచిన బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వానిదేనని కల్వకుంట్ల తారక రామారావు తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మధ్య ఉన్న అనుబంధం వల్లే బాధిత బాలికకు అన్యాయం జరిగిందని విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన, ఈ వ్యవహారంలో ప్రభుత్వం వ్యవహరించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.మైనర్ బాలిక తనకు అన్యాయం జరిగిందని కుటుంబ సభ్యులతో కలిసి పోలీస్ స్టేషన్‌కు వెళ్తే అర్ధరాత్రి వరకు నిలబెట్టి వేధించారని కేటీఆర్ ఆరోపించారు. నిందితుడిని అరెస్ట్ చేయకుండా తొమ్మిది రోజుల పాటు కాపాడిందీ రాష్ట్ర ప్రభుత్వమేనన్నారు. తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్రంగా స్పందించడంతోనే చివరికి ప్రభుత్వం దిక్కుతోచని పరిస్థితుల్లో అరెస్ట్ చేసిందని పేర్కొన్నారు. హైకోర్టు బెయిల్ ఇవ్వబోదని స్పష్టం చేసిన తర్వాతే చర్యలు తీసుకున్నారని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి పర్యటన కారణంగా పోలీసులు బిజీగా ఉన్నారని ప్రభుత్వం చెప్పడం సిగ్గుచేటని విమర్శించారు. "ప్రధానమంత్రి వస్తే మూడు రోజుల పాటు నేరస్థులు స్వేచ్ఛగా తిరగాలా?" అని ప్రశ్నించారు. రాష్ట్ర హోంశాఖకు బాధ్యుడైన ముఖ్యమంత్రి ఇలాంటి సాకులు చెప్పడం బాధాకరమన్నారు. పోక్సో కేసు వంటి సున్నితమైన అంశంపై తాము ఇప్పటి వరకు రాజకీయాలు

➤ మిగతా 2వ పేజిలో..

## యువతలో తగ్గిపోతున్న నిద్ర సమయం!



- అర్ధరాత్రి వరకు మేల్కొంటున్న యువత
- మొబైల్, ఉద్యోగ ఒత్తిడితో దెబ్బతింటున్న ఆరోగ్యం
- నిద్రలేమితో పెరుగుతున్న మానసిక సమస్యలు

డెస్క్, మే 22 ఒకప్పుడు రాత్రి సమయానికి నిద్రపోవడం సహజ జీవన విధానంలో భాగంగా ఉండేది. కానీ ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. ముఖ్యంగా యువతలో నిద్ర సమయం రోజు రోజుకు తగ్గిపోతుండటం వైద్య నిపుణులను ఆందోళనకు గురిచేస్తోంది. అర్ధరాత్రి వరకు మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలు, ఆటలు, చిత్రాలు, ఉద్యోగ పనులు, చదువులతో గడపడం ఇప్పుడు సాధారణంగా మారిపోయింది. చాలా మంది యువత రోజుకు అవసరమైన నిద్ర పొందడం లేదని తాజా అధ్యయనాలు చెబుతున్నాయి. రాత్రివేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉండటం వల్ల శరీరానికి అవసరమైన విశ్రాంతి దక్కడం లేదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా కనిపిస్తోందని చెబుతున్నారు. మొబైల్ ఫోన్లు యువత నిద్రను తీవ్రంగా ప్రభావితం చేస్తున్న ప్రధాన కారణాల్లో ఒకటిగా మారాయి. పడుకునే ముందు గంటల పాటు సామాజిక మాధ్యమాల్లో గడపడం, చిన్న వీడియోలు చూడడం, ఆటలు ఆడడం వల్ల మెదడు విశ్రాంతి

➤ మిగతా 2వ పేజిలో..

లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన

## విద్యుత్ శాఖ అధికారి

- రూ.25 వేల లంచం స్వీకరిస్తుండగా పట్టివేత
- మెదక్ జిల్లా నర్సాపూర్‌లో ఏసీబీ దాడి



మెదక్, మే 22 మెదక్ జిల్లా నర్సాపూర్ విద్యుత్ విభాగంలో పని చేస్తున్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్ లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కాడు. నర్సాపూర్ ఆపరేషన్స్ విభాగానికి చెందిన ఏడీఈ ముద్దం రమణారెడ్డి అధికారిక పనికి సంబంధించి రూ.25 వేల లంచం డిమాండ్ చేసి స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఏసీబీ విడుదల చేసిన వివరాల ప్రకారం, ఫిర్యాదుదారునికి సంబంధించిన 11 వర్క్ బిల్లులను మెదక్ డివిజనల్ ఇంజినీర్ కార్యాలయానికి ఫార్వర్డ్ చేయడానికి ముద్దం రమణారెడ్డి లంచం కోరినట్లు తెలిసింది. మొత్తం రూ.3,13,882 విలువైన బిల్లులను ముందుకు పంపేందుకు రూ.25 వేల రూపాయలు ఇవ్వాలని ఒత్తిడి తెచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఫిర్యాదు అందుకున్న ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా ఉచ్చుపన్ని శుక్రవారం మధ్యాహ్నం నర్సాపూర్ కార్యాలయంలో

➤ మిగతా 2వ పేజిలో..

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

- భారీ ఆస్తుల కేసులో ఏసీబీ దాడులు
- 11 ప్రాంతాల్లో సోదాలు.. కోట్ల విలువైన ఆస్తుల గుర్తింపు




హైదరాబాద్, మే 22 మేడ్చల్--మల్కాజ్‌గిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్టు చేశారు. అక్రమ ఆస్తుల కేసులో భాగంగా శుక్రవారం ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మొత్తం 11 ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు విస్తృత సోదాలు నిర్వహించారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో కూడా తనిఖీలు

➤ మిగతా 2వ పేజిలో..

## భారత్--సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం

- ఢిల్లీలో ప్రధాని మోదీతో సైప్రస్ అధ్యక్షుడి భేటీ
- ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చలు
- వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో సహకారం విస్తరణ



న్యూఢిల్లీ, మే 22: భారత ప్రధాని నరేంద్ర మోదీ సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడిస్తో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలను మరింత

➤ మిగతా 2వ పేజిలో..

ఇన్సూరెన్స్ డబ్బుల కోసం

## భార్య హత్య

- ఉరివేసుకున్నట్లు చిత్రీకరించిన భర్త
- ఖమ్మం జిల్లాలో కలకలం రేపిన ఘటన
- హత్య కోణంలో పోలీసుల విచారణ

➤ 2వ పేజిలో..




- జూన్ 18న పోలింగ్ నిర్వహణ
- ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు స్థానాలకు ఎన్నిక
- స్వేచ్ఛాయుత ఎన్నికలకు ప్రత్యేక ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మే 22 : దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 24 రాజ్యసభ స్థానాల ఎన్నికల షెడ్యూల్‌ను భారత ఎన్నికల సంఘం శుక్రవారం విడుదల చేసింది. జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించింది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టనున్నట్లు తెలిపింది. ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, కర్ణాటక, గుజరాత్‌తో పాటు పలు రాష్ట్రాల్లో రాజ్యసభ సభ్యుల పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జూన్ 1న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. జూన్ 8 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జూన్ 9న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. జూన్ 11 నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువుగా నిర్ణయించారు. జూన్ 18న పోలింగ్ నిర్వహించి అదే రోజు సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపడతారు. జూన్ 20తో మొత్తం ఎన్నికల ప్రక్రియ పూర్తి కానుంది.ఈ ఎన్నికల్లో గుజరాత్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో నాలుగేసి రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో మూడేసి స్థానాలు, ఝార్ఖండ్‌లో రెండు స్థానాలకు పోలింగ్ నిర్వహిస్తారు. అలాగే

➤ మిగతా 2వ పేజిలో..

## 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

- దేశ సగటును మించిన తెలంగాణ వృద్ధిరేటు
- మహిళా సాధికారత, పారిశ్రామికాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి
- బ్యాంకులు రాష్ట్ర అభివృద్ధి భాగస్వాములుగా మారాలని పిలుపు
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



హైదరాబాద్, మే 22 : తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మహాత్మా జ్యోతిరావు ఫూలే ప్రజాభవన్‌లో నిర్వహించిన 49వ రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో పాల్గొన్న ఆయన రాష్ట్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. సంక్షేమ పథకాలు, మహిళా సాధికారత, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, మూసీ పునరుజ్జీవనం, గ్రామీణాభివృద్ధి వంటి అంశాలపై ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిషోర్, ఆర్బీఐ ప్రాంతీయ

➤ మిగతా 2వ పేజిలో..

## రాజ్యసభ ఎన్నికల షెడ్యూల్ విడుదల

మణిపుర్, మేఘాలయ, అరుణాచల్‌ప్రదేశ్, మిజోరం రాష్ట్రాల్లో ఒక్కో స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉన్న పిల్లి సుభాష్ చంద్రబోస్, ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, పరిమళ్ నత్వానీ, సానా సతీశ్ పదవీకాలం జూన్ 26తో ముగియనుంది. దీంతో రాష్ట్రంలోని నాలుగు స్థానాలకు జూన్ 18న ఎన్నికలు నిర్వహించనున్నారు. మధ్యప్రదేశ్‌లో మాజీ ముఖ్యమంత్రి దిగ్విజయ్ సింగ్ పదవీకాలం ముగియనుండగా, కర్ణాటకలో మాజీ ప్రధాని హెచ్‌డీ దేవేగౌడ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పదవీకాలాలు కూడా ముగియనున్నాయి. దీంతో ఈ ఎన్నికలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

స్వేచ్ఛాయుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. బ్యాలెట్ పత్రంపై ప్రాధాన్యత క్రమాన్ని గుర్తించేందుకు రిటర్నింగ్ అధికారి అందించే వైలెట్ రంగు ప్రత్యేక పెన్నును మాత్రమే వినియోగించాలని స్పష్టం చేసింది. ఇతర పెన్నులతో ఓటు గుర్తిస్తే ఆ ఓటు చెల్లదని హెచ్చరించింది. ఎన్నికల నిర్వహణపై పరిశీలకులతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని వెల్లడించింది. ఇదే సమయంలో మహారాష్ట్ర, తమిళనాడుకు చెందిన రెండు రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికల షెడ్యూల్‌ను కూడా ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో ఎన్‌సీపీ నాయకురాలు సునేత్రా అజిత్ పవార్ రాజీనామాతో ఒక స్థానం ఖాళీ కాగా, తమిళనాడులో అన్నాడీఎంకే నేత సీవీ షణ్ముగం రాజీనామాతో మరో స్థానం ఖాళీ అయింది. ఈ రెండు స్థానాలకు కూడా జూన్ 18న పోలింగ్ నిర్వహించనున్నారు.

## యువతలో తగ్గిపోతున్న నిద్ర సమయం

స్థితికి వెళ్లడం లేదని నిపుణులు చెబుతున్నారు. మొబైల్ తెర నుంచి వచ్చే కాంతి నిద్రకు అవసరమైన హార్మోన్ల ఉత్పత్తిని తగ్గిస్తోందని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. దీంతో రాత్రి ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవడం అలవాటుగా మారుతోంది. కొన్ని సందర్భాల్లో నిద్రపోయిన తర్వాత కూడా మధ్య మధ్యలో మేల్కొనే పరిస్థితులు పెరుగుతున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ అలవాట్లు దీర్ఘకాలంలో శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

ఉద్యోగ ఒత్తిడి కూడా యువత నిద్రను దూరం చేస్తున్న మరో ప్రధాన కారణంగా మారింది. ముఖ్యంగా సమాచార సాంకేతిక రంగం, ప్రైవేటు సంస్థలు, రాత్రి విధులు నిర్వహించే ఉద్యోగాల్లో పనిచేసే యువత ఎక్కువగా నిద్రలేమితో బాధపడుతున్నారు. ఇంటి నుంచి పనిచేసే విధానం పెరగడంతో పని సమయాలకు పరిమితులు లేకుండా పోయాయని ఉద్యోగులు చెబుతున్నారు. పనిభారం, లక్ష్యాల ఒత్తిడి, ఉద్యోగ భయం కారణంగా చాలామంది రాత్రివేళల్లో కూడా మానసిక ఒత్తిడితోనే ఉంటున్నారు. విద్యార్థుల్లో కూడా ఇదే పరిస్థితి కనిపిస్తోంది. పరీక్షల ఒత్తిడి, అదనపు శిక్షణ తరగతులు, పోటీ పరీక్షల సిద్ధత కారణంగా చాలా మంది విద్యార్థులు రాత్రి వేళల్లో ఎక్కువసేపు మేల్కొని ఉంటున్నారు. దీంతో శరీరానికి అవసరమైన విశ్రాంతి పూర్తిగా తగ్గిపోతోందని నిపుణులు పేర్కొంటున్నారు.

నిద్రలేమి కేవలం అలసటకే పరిమితం కాదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. సరిపడ నిద్ర లేకపోతే మధుమేహం, రక్తపోటు, గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం పెరుగుతుందని చెబుతున్నారు. అలాగే జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, కోపం పెరగడం, ఆందోళన, నిరాశ వంటి మానసిక సమస్యలు కూడా ఎక్కువవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. కొంతమంది యువతలో ఒంటరితనం, ఆత్మవిశ్వాసం తగ్గిపోవడం వంటి పరిస్థితులు కూడా కనిపిస్తున్నాయని మానసిక వైద్యులు హెచ్చరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో కూడా ఇప్పుడు మొబైల్ వినియోగం పెరగడంతో నిద్రలేమి సమస్య వేగంగా విస్తరిస్తోందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నిద్ర సమస్యను చిన్న విషయంగా తీసుకోవద్దని వైద్యులు సూచిస్తున్నారు. ప్రతిరోజూ ఒకే సమయానికి నిద్రపోవడం, పడుకునే ముందు మొబైల్ వినియోగాన్ని తగ్గించడం, రాత్రివేళ తేలికపాటి ఆహారం తీసుకోవడం, రోజూ కొంతసేపు వ్యాయామం చేయడం వంటి అలవాట్లు మంచి నిద్రకు సహాయపడతాయని చెబుతున్నారు. అలాగే మానసిక ప్రశాంతత కోసం కుటుంబ సభ్యులతో సమయం గడపడం, ప్రకృతికి దగ్గరగా ఉండడం కూడా అవసరమని సూచిస్తున్నారు. ఆధునిక జీవనశైలిలో డబ్బు, ఉద్యోగం, వినోదం ఎంత ముఖ్యమో ఆరోగ్యానికి నిద్ర కూడా అంతే అవసరమని యువత గుర్తించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ అధికారి



దాడి నిర్వహించారు. లంచం మొత్తాన్ని స్వీకరిస్తున్న సమయంలోనే అధికారిని అదుపులోకి తీసుకున్నారు. ఆయన వద్ద నుంచి రూ.25 వేల నగదును స్వాధీనం చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగిగా ప్రజా విధులను నిజాయితీగా నిర్వహించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, అక్రమ లాభం కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. నిందితుడిని అరెస్ట్ చేసి హైదరాబాద్‌లోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఫిర్యాదుదారుని వివరాలను భద్రతా కారణాల రీత్యా గోప్యంగా ఉంచినట్లు ఏసీబీ తెలిపింది. ప్రభుత్వ కార్యాలయాల్లో ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1064కు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరింది. వాట్సాప్, సోషల్ మీడియా వేదికల ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించింది. రాష్ట్రంలో అవినీతికి అడ్డుకట్ట వేయడానికి ఏసీబీ ప్రత్యేక చర్యలు చేపడుతోందని అధికారులు తెలిపారు. ప్రజలు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పోక్సో కేసులో ప్రభుత్వ వైఖరిపై కేటీఆర్ తీవ్ర విమర్శలు

➢ మొదటి పేజి తరువాయి

చేయలేదని కేటీఆర్ తెలిపారు. కానీ ముఖ్యమంత్రి తమపై విమర్శలు చేయడంతో స్పందించాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. దేశంలో ఎక్కడైనా పోక్సో కేసు నిందితుడు తొమ్మిది రోజుల పాటు తప్పించుకొని తిరిగిన ఉదాహరణ ఉందా అని ప్రశ్నించారు. కేవలం అధికార అండదండల వల్లే నిందితుడు తప్పించుకున్నాడని ఆరోపించారు.

బాధిత కుటుంబంపై 'హనీ ట్రాప్' పేరుతో కౌంటర్ కేసులు పెట్టడం వెనుక ఎవరు ఉన్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి సన్నిహితుల ఆసుపత్రిలో నిందితుడిని దాచిపెట్టారనే వార్తలపై విచారణ జరపాలని కోరారు. ఒకవైపు తన కుమారుడికి సంబంధం లేదని కోర్టులో చెప్పి, మరోవైపు తానే పోలీసులకు అప్పగించానని చెప్పడం ఎలా సాధ్యమో బండి సంజయ్ సమాధానం చెప్పాలని అన్నారు. ఈ వ్యవహారంలో బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని, మీడియాను అప్రమత్తం చేస్తూ ముందుకు వెళ్లారని కేటీఆర్ ప్రశంసించారు. ఆయనపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రాష్ట్రంలో ఆడబిడ్డలకు అన్యాయం జరిగిన ప్రతిసారి తామే పోరాడామని, భవిష్యత్తులో కూడా బాధితులకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. ఈ మొత్తం వ్యవహారంలో మీడియా పాత్రపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. "హనీ ట్రాప్" అంటూ వార్తలు రాయించిన వ్యక్తులు ఎవరో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి మీడియా సంస్థలకు ఫోన్ చేసి వార్తలు ఆపించారని వస్తున్న ఆరోపణలపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు. నేరస్థుడు ఎవడైనా నేరస్థుడేనని, అధికారంలో ఉన్నవారికి ప్రత్యేక రక్షణ ఉండకూడదని కేటీఆర్ స్పష్టం చేశారు.

## 3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ లక్ష్యం

డైరెక్టర్ చిన్మయ్ మోహన్, ఎస్బీఐ సీఎంజీఎం నీలేష్ ద్వివేది తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో బ్యాంకుల పాత్ర కీలకమని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బ్యాంకులు కేవలం డిపాజిట్లు స్వీకరించే, రుణాలు ఇచ్చే సంస్థలుగానే కాకుండా రాష్ట్ర వ్యూహాత్మక అభివృద్ధి భాగస్వాములుగా వ్యవహరించాలని సూచించారు.

ప్రస్తుతం దేశ సగటు వృద్ధిరేటు 8.2 శాతంగా ఉండగా తెలంగాణ 10.7 శాతం వృద్ధిరేటుతో ముందంజలో ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. దేశ తలసరి ఆదాయం రూ.2.1 లక్షలు మాత్రమే ఉండగా తెలంగాణ తలసరి ఆదాయం రూ.4.18 లక్షలతో అగ్రస్థానంలో ఉందన్నారు. రాష్ట్రంలో బ్యాంకుల మొత్తం డిపాజిట్లు రూ.9.43 లక్షల కోట్లకు, అడ్వాన్సులు రూ.12.34 లక్షల కోట్లకు చేరుకోవడం విశేషమన్నారు. 130.78 శాతం క్రెడిట్–డిపాజిట్ నిష్పత్తితో తెలంగాణ దేశంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని పేర్కొన్నారు. వ్యవసాయం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతులు, పాడి రైతులు, మత్స్యకారులు, అనుబంధ రంగాలకు బ్యాంకులు మరింత సహకారం అందించాలని కోరారు. వ్యవసాయ రుణాల పంపిణీలో బ్యాంకులు లక్ష్యాలను మించి పనిచేయడం అభినందనీయమన్నారు. రూ.1,65,297 కోట్ల లక్ష్యానికి గాను రూ.1,68,401 కోట్ల వ్యవసాయ రుణాలు పంపిణీ చేయడం రాష్ట్ర బ్యాంకింగ్ వ్యవస్థ సామర్థ్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.

విద్యార్థులకు ఇచ్చే విద్యారుణాలు భవిష్యత్తుపై పెట్టుబడులని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. యువతకు సానుకూల దృక్పథంతో రుణాలు అందించాలని బ్యాంకులకు సూచించారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలు, మహిళా పారిశ్రామికవేత్తలు, దళితులు, గిరిజన యువతకు మరింత రుణ సహాయం అందించాలని కోరారు. తెలంగాణ పారిశ్రామిక రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాల్లో ఒకటిగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పునరుత్పాదక ఇంధన రంగానికి ప్రాధాన్యం పెరుగుతోందని, తెలంగాణ కూడా సౌరశక్తి రంగంలో వేగంగా ముందుకు సాగుతోందని తెలిపారు. రూఫ్‌టాప్ సోలార్ ప్యానెల్స్, పర్యావరణహిత ప్రాజెక్టులకు బ్యాంకులు చురుకుగా రుణాలు ఇవ్వాలని సూచించారు. మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్ పనులు ప్రభుత్వ ప్రధాన లక్ష్యాలుగా కొనసాగుతున్నాయని వివరించారు. తెలంగాణలో వేగంగా పట్టణీకరణ జరుగుతోందని, దీని వల్ల సేవల రంగానికి భారీ అవకాశాలు ఉన్నాయని అన్నారు.

మహిళా ఆర్థిక సాధికారత కోసం స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే వడ్డీలేని రుణాలను రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో మహిళా సంఘాలకు రుణాల పంపిణీని యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. నగరంలోని మురికివాడల మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహం అందించనున్నట్లు తెలిపారు. మహిళలు వ్యాపార, చిన్నతరహా పరిశ్రమల్లో ముందుకు రావాలని ప్రభుత్వం కోరుకుంటోందన్నారు. త్వరలో రాష్ట్రంలో అనేక ఇండస్ట్రియల్ హబ్‌లు, క్లస్టర్లు ఏర్పాటు చేయనున్నట్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. ఫార్మా, ఫ్యాబ్ సిటీ, స్టీల్, లెదర్, టెక్స్‌టైల్ రంగాల్లో ప్రత్యేక పారిశ్రామిక మండలాలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా తెలంగాణను దేశంలోనే అగ్రగామి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా తీసుకెళ్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

## భారత్––సైప్రస్ వ్యూహాత్మక భాగస్వామ్యం

బలోపేతం చేసే అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపినట్లు ప్రధాని మోదీ తెలిపారు. భారత్––సైప్రస్ సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యంగా అభివృద్ధి చేయాలని రెండు దేశాలు నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. భారత్, సైప్రస్ దేశాల మధ్య ఉన్న సన్నిహిత బంధాలు ఉమ్మడి విలువలపై ఆధారపడి ఉన్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇరు దేశాలు మరింత సమగ్ర భాగస్వామ్యంతో ముందుకు సాగనున్నాయని తెలిపారు. పరస్పర సహకారంతో ప్రపంచస్థాయిలో కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఇరు దేశాలు భావిస్తున్నాయని చెప్పారు. వాణిజ్య, పెట్టుబడి రంగాల్లో భారత్––సైప్రస్ సంబంధాలు వేగంగా విస్తరిస్తున్నాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య పెట్టుబడుల ప్రవాహం పెరగడం ఆనందదాయకమని తెలిపారు. రానున్న రోజుల్లో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మరింత విస్తరించేందుకు చర్యలు చేపడతామని వెల్లడించారు. సాంకేతికత, సముద్ర రవాణా, సేవల రంగం, మౌలిక వసతులు వంటి విభాగాల్లో సహకారం పెంపుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. వ్యాపార అవకాశాలను విస్తరించడం ద్వారా ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలకు ప్రయోజనం కలుగుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు. అంతర్జాతీయ వేదికలపై పరస్పర మద్దతును కొనసాగించేందుకు కూడా అంగీకరించారు. సైప్రస్ అధ్యక్షుడు నికోస్ క్రిస్టోడౌలిడిస్ భారతదేశంతో సంబంధాలను మరింత బలోపేతం చేయాలని తమ దేశం ఆకాంక్షిస్తోందని తెలిపారు. భారత్‌తో వ్యూహాత్మక భాగస్వామ్యం తమ దేశానికి ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇరు దేశాల మధ్య ఉన్న స్నేహబంధం భవిష్యత్తులో మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భేటీ ద్వారా భారత్––సైప్రస్ సంబంధాలు కొత్త దశలోకి అడుగుపెట్టాయని విశ్లేషకులు భావిస్తున్నారు. పెట్టుబడులు, వాణిజ్యం, సాంకేతిక రంగాల్లో సహకారం పెరగడం ద్వారా రెండు దేశాలకు ఆర్థికంగా లాభం చేకూరే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు. అంతర్జాతీయ రాజకీయ, ఆర్థిక రంగాల్లో కూడా ఈ భాగస్వామ్యం కీలకంగా మారనుందని విశ్లేషిస్తున్నారు.

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్


చేపట్టగా భారీ స్థాయిలో ఆస్తులు వెలుగులోకి వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. ఏసీబీ దర్యాప్తులో వంశీమోహన్‌కు చెందిన కోట్ల రూపాయల విలువైన ఆస్తులను గుర్తించినట్లు సమాచారం. వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లను అధికారులు గుర్తించారు. అదనంగా రూ.1.2 కోట్ల విలువైన మూడు ఇళ్లు కూడా ఉన్నట్లు దర్యాప్తులో బయటపడింది. ఇబ్రహీంపట్నం పరిధిలోని నారపల్లి వద్ద రెండు ఎకరాల్లో నిర్మించిన ఫామ్ హౌస్ కూడా వంశీమోహన్‌కు చెందినదిగా ఏసీబీ అధికారులు గుర్తించారు. గతంలో శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన సమయంలో ప్రభుత్వ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకున్నారనే ఆరోపణలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురం ప్రాంతాల్లో సుమారు ఎనిమిది ఎకరాల భూమిని ఆక్రమించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. ఈ భూములను మొదట తన మామ పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించి, అనంతరం రియల్టర్లకు బదిలీ చేసినట్లు ఏసీబీ అధికారులు గుర్తించినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో పలు ఆర్థిక లావాదేవీలను కూడా అధికారులు పరిశీలిస్తున్నారు.

దర్యాప్తులో భాగంగా ఒక రియల్టర్ నుంచి పది ప్లాట్లను గిఫ్ట్ డీడ్ రూపంలో తీసుకున్నట్లు ఏసీబీ గుర్తించింది. ప్రభుత్వ పదవిని దుర్వినియోగం చేసి అక్రమంగా ఆస్తులు కూడబెట్టినట్లు ప్రాథమిక ఆధారాలు లభించడంతో వంశీమోహన్‌ను అరెస్టు చేసినట్లు అధికారులు తెలిపారు. స్వాధీనం చేసుకున్న పత్రాలు, ఆస్తుల విలువ, ఆర్థిక లావాదేవీలపై మరింత లోతైన దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ వెల్లడించింది. అక్రమ ఆస్తుల మొత్తం విలువ ఇంకా పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. కేసుకు సంబంధించి మరికొంతమందిపై కూడా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.

## ఇన్సూరెన్స్ డబ్బుల కోసం భార్య హత్య



ఖమ్మం, మే 22 ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం గోల్ తండాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ఇన్సూరెన్స్ డబ్బుల కోసం ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యను భర్తే హత్య చేశాడని మృతురాలి కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. హత్య అనంతరం ఆమె ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించి నిందితుడు పరారైనట్లు సమాచారం. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. మృతురాలు మీనాక్షి, భర్త శివాజీ 14 సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వీరికి ఇద్దరు కుమారులు ఉన్నారు. తిరుమలాయపాలెం మండలం పాతర్లపాడు స్టేజ్ సమీపంలోని గోల్ తండాలో కుటుంబంతో కలిసి నివాసం ఉంటున్నారు. బయటకు సాధారణ కుటుంబంలా కనిపించినా, ఇంట్లో తరచూ గొడవలు జరిగేవని బంధువులు




చెబుతున్నారు. ఇటీవల ఇంటిపై సుమారు రూ.80 లక్షల రుణభారం ఉందని, మీనాక్షి పేరుపై కోటి రూపాయల ఇన్సూరెన్స్ పాలసీ ఉండటంతో డబ్బుల కోసం ఈ హత్య జరిగి ఉండొచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం భార్యను చిత్రహింసలకు గురిచేసి చివరకు హత్య చేశాడని ఆరోపిస్తున్నారు. గతంలో కూడా శివాజీ తన భార్యపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయని చెబుతున్నారు. మీనాక్షిని కిందపడేసి పిడిగుద్దులతో కొట్టిన దృశ్యాలను బంధువులు బయటపెట్టారు. భర్త తరచూ ఆమెను హింసించేవాడని, అతడి ప్రవర్తన చాలా దారుణంగా ఉండేదని ఆరోపిస్తున్నారు. కుటుంబ కలహాల పేరుతో సంవత్సరాలుగా ఆమె మానసిక, శారీరక వేధింపులు ఎదుర్కొంటున్నట్లు మృతురాలి బంధువులు తెలిపారు. ఈరోజు మీనాక్షి అనుమానాస్పద స్థితిలో మృతి చెందగా, భర్త శివాజీ ఆమె ఉరివేసుకొని చనిపోయినట్లు చిత్రీకరించి అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది. ఘటన సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు. ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే ఈ హత్య జరిగిందా లేదా మరేదైనా వ్యక్తిగత కారణం ఉందా అనే దానిపై సమగ్ర విచారణ జరపాలని మృతురాలి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. నిందితుడిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఘటనతో గోల్ తండాలో విషాద వాతావరణం నెలకొంది.

## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- రైతుల సమస్యలపై కవిత ఆగ్రహం
- సెక్రటేరియట్ ముందు వడ్లు పోసి నిరసన
- కొనుగోళ్లలో ఆలస్యంపై ప్రభుత్వానికి హెచ్చరిక
- రైతులను మోసం చేస్తున్నారంటూ విమర్శలు

హైదరాబాద్, మే 22 రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల గోస పట్టని ప్రభుత్వానికి బుద్ధి రావాలనే ఉద్దేశంతో సెక్రటేరియట్ ముందు నిరసన చేపట్టినట్లు తెలిపారు. తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో వడ్లు పోసి నిరసన తెలియజేసినట్లు వెల్లడించారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలను కొనుగోలు చేసి వారికి అండగా నిలవాలనే బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానికి లేకపోయిందని మండిపడ్డారు. మండుతున్న ఎండల కారణంగా రైతులు వడదెబ్బకు గురై కల్లాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు అకాల వర్షాలతో తడిసిన ధాన్యం, మక్కలు, పొద్దుతిరుగుడు పువ్వు, జొన్నలను రైతులు ఆరబెడుతూ కొనుగోలు కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. కాంటా వేసే సిబ్బంది లేక రైతులు రోజుల తరబడి ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు.

కొనుగోలు కేంద్రాల్లో తూకాల్లో తరుగు తీస్తున్నారని, తేమ పేరుతో కొనుగోళ్లను ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని విమర్శించారు. ఏ గ్రేడ్ ధాన్యాన్ని బి గ్రేడ్‌గా చూపిస్తూ మిల్లర్లు రైతులను మోసం చేస్తున్నారని, ఈ వ్యవహారాలను పర్యవేక్షించే అధికారులు కూడా పట్టించుకోవడం లేదని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. రెండున్నరేళ్లుగా వ్యవసాయ శాఖపై సమీక్ష నిర్వహించని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రాష్ట్రానికి పట్టిన దరిద్రమని కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ప్రత్యక్షంగా కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. పండిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రక్షణ సేన తరఫున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇవాళ సెక్రటేరియట్ ముందు చేపట్టిన నిరసన కేవలం శాంపిల్ మాత్రమేనని కవిత హెచ్చరించారు. వానలు పడేలోపు కొనుగోళ్ల ప్రక్రియను పూర్తి చేయకపోతే తెలంగాణ రక్షణ సేన మరింత తీవ్రంగా ఉద్యమంలోకి దిగుతుందని స్పష్టం చేశారు. రైతులను ఇబ్బంది పెట్టే పరిస్థితులు కొనసాగితే రాష్ట్రవ్యాప్తం గా ఆందోళనలు చేపడతామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల సమస్యలను గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. కొనుగోళ్లలో పారదర్శకత తీసుకురావాలని, మిల్లర్ల అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. రైతులకు న్యాయం జరగకపోతే మంత్రులు, ఎమ్మెల్యేలు తెలం గాణలో తిరగలేని పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తూ ప్రభుత్వం తక్షణమే స్పందించాలని సూచించారు.



THARANGALU DAILY NEWS
శనివారం, 23 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు పాటించండి

- సర్పంచ్- దాసరి రమేష్



**నర్సంపేట ప్రతినిధి, మే:22( తరంగాలు)** ఖానాపురం మండలం ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎండలు తీవ్రంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, వడదెబ్బ పట్ల గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా ఉష్ణోగ్రతలు 42 డిగ్రీలకు పైగా నమోదవుతున్నాయని, ముఖ్యంగా మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు ఎవరు అత్యవసరమైతే తప్ప బయటకి రావద్దని సూచించారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు నీరు ఎక్కువగా తాగాలని, దాహం వేయకపోయినా ప్రతి గంటకు ఒక గ్లాసు మంచినీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు తాగాలని, వేడి, ఎండ సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని తప్పని సరి అయితే గొడుగు, టోపీ, తెల్లటి కాటన్ దుస్తులు ధరించాలన్నారు. తీవ్రమైన తలనొప్పి, వాంతులు, కళ్ళు తిరగడం, చర్మం పొడిబారడం వడదెబ్బ లక్షణాలు అని ఇలాంటివి కనిపిస్తే వెంటనే నీడకు చేర్చి, శరీరంపై తడిగుడ్డ వేసి, దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలన్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు ఎండలోకి వెళ్లకుండా చూసుకోవాలని, మరియు అలవాట్లలో భాగంగా ఆల్కహాల్ మరియు టీ, కాఫీ మానేయాలని ఇవి శరీరంలో నీటి శాతం తగ్గిస్తాయని తద్వారా శరీరం నిరసించి ఇబ్బంది పడే పరిస్థితి వస్తుందన్నారు. గ్రామంలో ఎవరికైనా అస్వస్థతగా అనిపిస్తే వెంటనే పంచాయతీ కార్యాలయానికి గాని, పాలకవర్గ సభ్యులకు లేదా వైద్య సిబ్బందికి సమాచారం ఇవ్వాలని గ్రామంలో ఒక్కరి ప్రాణ నష్టం జరిగిన అది గ్రామానికి వారి యొక్క కుటుంబ సభ్యులకు నష్టం జరుగుతుంది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ - పెండెం శ్రీలక్ష్మి రామానంద్



**నర్సంపేట ప్రతినిధి, మే:22( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా స్థాయి సమీక్ష సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పెండెం - శ్రీ లక్ష్మీ రామానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరవేస్తామని, వార్డు సభల ద్వారా అర్హులను గుర్తించడం జరుగుతుందని, ప్రభుత్వం అందిస్తున్న ఆరు గ్యారెంటీలను లబ్ధిదారులకు చేకూర్చడానికి నిరంతరం కృషి చేస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో నర్సంపేట పట్టణాన్ని ఆదర్శవంతమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని, అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తామని అన్నారు. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి, అనేక సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పథకాలను, సేవలను ప్రజల వద్దకు నేరుగా తీసుకువెళ్తామని మరియు క్షేత్రస్థాయిలో ఉన్న ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని అన్నారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి సమస్య త్వరలో పరిష్కారం





- పరిశీలన చేసిన ఎమ్మెల్యే- దొంతి మాధవరెడ్డి

**నర్సంపేట ప్రతినిధి, మే:22( తరంగాలు)** నర్సంపేట నియోజకవర్గం నెక్కొండ మండల కేంద్రంలోని రైల్వే అండర్ బ్రిడ్జి సైడ్ గోడలు ఎత్తుగా ఉండడంతో ప్రజలు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రైల్వే మరియు రెవెన్యూ, ఆర్ అండ్ బి అధికారులతో కలిసి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి బ్రిడ్జి క్షేత్రస్థాయిలో పరిశీలన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైల్వేలో అండర్ బ్రిడ్జి సైడ్ గోడలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారని తద్వారా రోడ్డు వెడల్పు చేయాలని రైల్వే మరియు ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. తదనుగుణంగా నివేదిక తయారు చేయాలని అధికారులను కోరారు. అదేవిధంగా నెక్కొండ రైల్వే స్టేషన్ లో పలు సమస్యలను రైల్వే అధికారుల దృష్టికి తీసుకువచ్చి ప్రజలకు, వ్యాపారస్తులకు త్వరలో ఇబ్బందులు తొలగిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట ఆర్డిఓ ఉమారాణి, రైల్వే అసిస్టెంట్ డివిజనల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అంజిరెడ్డి, ఆర్ అండ్ బి ఈ ఈ రాజేందర్, మండల నాయకులు, మండల అధికారులు, ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వ్యవసాయంలో శాస్త్రీయ మెలకువలు తెలిపిన ప్రాంతీయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు





**నర్సంపేట ప్రతినిధి, మే:22( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం సంయుక్తంగా చేపట్టి రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం ద్వారా ఖానాపురం మండలం పరిధిలోని ధర్మారావు పేట గ్రామంలో రైతులకు వ్యవసాయ మరియు సంబంధిత అనుబంధ రంగాలలో అధునాతన శాస్త్రీయ మెలకువలు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిశోధన స్థానం వరంగల్ శాస్త్రవేత్తలు డాక్టర్ వీరన్న, ప్రధాన శాస్త్రవేత్త( సేద్య విభాగం) మరియు గోన్యా నాయక్, శాస్త్రవేత్త ( వృక్ష ప్రజననము ) పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత మొక్కజొన్న మరియు వరి పంట కొయ్యకాళ్లను ఎట్టి పరిస్థితుల్లో కాల్చకూడదని, కాల్చితే భూమిలోని మేలు చేసే మిత్ర పురుగులు గణనీయంగా తగ్గి, భూసారం క్షీణించిపోయి తద్వారా పంట దిగుబడులు తగ్గి రైతుకు నష్టం వాటిల్లునని, పర్యావరణానికి కూడా నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, వ్యవసాయ విశ్వవిద్యాలయం కోర్సు అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులు సూర్య, సునీల్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి అంకుషావలి, గ్రామ సర్పంచ్ మాద్రాజు వెంకన్న, బాల్ తండా సర్పంచ్ సునీత, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాల పెంపులో కానరాని పారదర్శకత

- పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా పెంపు లేదు...
- 3 లక్షలకు పైగా ఉన్న స్కీం వర్కర్లను ఏ కేటగిరీలోకి తీసుకొస్తారో స్పష్టత లేదు.
- బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు- గోనె యువరాజు



**నర్సంపేట ప్రతినిధి, మే:22( తరంగాలు)** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన వేతనాల పెంపు లో శాస్త్రీయత లేదని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు పెరగ లేదని బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు అన్నారు. కార్మికులు, కార్మిక సంఘాలు చేసిన డిమాండ్లను పట్టించుకోకుండా వేతన పెంపుదల కోసం క్యాబినెట్ సబ్ కమిటీ వేశామని దేశానికి ఆదర్శంగా ఉండేలా శాస్త్రీయ పద్ధతిలో కనీస వేతనాల పెంపుదల చేస్తామని సీఎం ప్రకటించి ఆచరణలో మాత్రం చిత్తశుద్ధి లోపించిందని అన్నారు. కనీస వేతనాల పెంపుదల సందర్భంగా కరువు భత్యం గురించి ప్రస్తావించకపోవడం దారుణమని పెరిగిన వేతనాలు నాలుగు కేటగిరీలలో అన్ స్కిల్డ్ వర్కర్లకు 16000/-, సెమీ స్కిల్ వర్కర్లకు 17000/-, స్కిల్ వర్కర్లకు 18500/-, హైస్కిల్డ్ వర్కర్లకు 20000/- పెంచినట్లు సీఎం ప్రకటించారు. ఇందులో ఒక్క అన్సికిల్డ్ వర్కర్ల తప్ప మిగతా వారికి బేసిక్ కరువు భత్యం కలుపుకొని ఇప్పటికే వస్తున్న జీతానికి, పెరిగిన దానికి పెద్ద తేడా లేదని తెలిపారు. కాంట్రాక్ట్ లేబర్ జీవో 11 ప్రకారం ఇప్పటికే రాష్ట్రంలో కార్మికులకు 13098 నుంచి 23683 వరకు వేతనాలు పొందుతున్నారని దీనిని బట్టి చూస్తే ప్రభుత్వం పెంచింది పెద్దగా ఏమీ లేదని విమర్శించారు. జీవో నాలుగరులో స్కిల్డ్ కార్మికునికి 19572 ఉండగా సీఎం ప్రకటించిన వేతనం 18500/- మాత్రమేనని గతంతో పోలిస్తే 1072 రూపాయలు తగ్గిందని తెలిపారు. బి ఆర్ ఎస్ అధికారంలో ఉండగా కనీస వేతనాల సలహా మండలి బోర్డు అండ్ స్కిల్డ్ కార్మికునికి కనీస వేతనం 18009/- రూపాయలు కరువు భత్యాన్ని ఒక్కొక్క పాయింట్ కు 12/- రూపాయలు సిఫార్సు చేశారని గుర్తు చేశారు. దీనితోపాటు 2021 జూన్ 25 న బిఆర్ఎస్ ప్రభుత్వం 5 జీవోలను జారీ చేసిందని వాటికి కాంగ్రెస్ ప్రభుత్వం గెజిట్ కూడా విడుదల చేయలేదని పేర్కొన్నారు. వేతనాల పెంపు విషయంలో ఏ ప్రామాణికాన్ని కూడా పరిగణలోకి తీసుకోలేదని విమర్శించారు. కార్మిక సంఘాలు కనీస వేతన సలహా మండలి బోర్డు సిఫార్సులను కూడా పరిగణలోకి తీసుకోకుండా మంత్రివర్గ ఉప సంఘం పేరిట కనీస వేతనాలు ప్రకటించడం ఏమిటని ప్రశ్నించారు. 1948 కనీస వేతనాల చట్టం ప్రకారం పెరిగిన ధరలకు అనుగుణంగా డాక్టర్ అక్రాయి ఫార్ములా ప్రకారం శాస్త్రీయంగా లెక్కగడితే కనీస వేతనం నెలకు 32000 /- ఇవ్వాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఒకవైపు చెబుతున్న దేశంలో ఉన్న కార్మిక సంఘాలు కనీస వేతనం 26,000 /- అయినా ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నా సీఎం పెడచెవిన పెట్టారని అన్నారు. రాష్ట్రంలో స్కీం వర్కర్లుగా అంగన్వాడి, ఆశా, ఎన్.ఆర్.ఇ.జి.ఎస్, ఎన్ ఆర్ హెచ్ ఎం, సర్వ శిక్ష అభియాన్ క్రింద 3 లక్షలకు పైన కార్మికులు పనిచేస్తున్నారని వీరు ఏ కేటగిరి కిందకి వస్తారో స్పష్టత లేదని వేతన సవరణను పున: సమీక్షించాలని డిమాండ్ చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**జఫర్గడ్ ప్రతినిధి, మే 22,(తరంగాలు):** ఓబులపూర్ గ్రామంలో గురువారం రోజున అనారోగ్య సమస్యలతో మునిగే మల్లమ్మ మరణించడం జరిగింది.వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళు అర్పించివారి కుటుంబాన్ని పరామర్శించి,5000/- రూపాయల ఆర్థిక సాయం చేసిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్ రావు గార్లపాటి నీరజ రెడ్డి ,మాజీ సర్పంచ్,దొంతమల్ల సంతోష్ స్థానిక సర్పంచ్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు యూత్ సభ్యులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన పదార్థం ఇది.. కానీ జాగ్రత్తగా తీసుకోవాల్సిందే

వేసవి కాలం కావడంతో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలు, పానీయాల వినియోగం పెరుగుతోంది. శరీరానికి చల్లదనాన్ని ఇచ్చే సంప్రదాయ పదార్థాల్లో గోండ్ కతీరా కూడా ఒకటి. సహజసిద్ధమైన ఈ గమ్‌ను చాలామంది శర్బత్‌లు, మిఠాయిలు, కూలింగ్ డ్రింక్స్‌లో ఉపయోగిస్తుంటారు. శరీరాన్ని చల్లగా ఉంచడంలో, హైడ్రేషన్ మెరుగుపరచడంలో ఇది సహాయపడుతుంది. అయితే గోండ్ కతీరాను సరైన సమయంలో, సరైన మోతాదులో తీసుకోవడం చాలా ముఖ్యమని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. పోషకాహార నిపుణుల ప్రకారం, గోండ్ కతీరాను ఉదయం ఖాళీ కడుపుతో లేదా మధ్యాహ్నానికి ముందు సమయంలో తీసుకోవడం ఉత్తమం. ముఖ్యంగా వేసవిలో దీనిని రోజులో తొందరగా తీసుకోవడం వల్ల శరీరానికి చల్లదనం ఎక్కువగా అందుతుందని చెబుతున్నారు. రాత్రి సమయంలో లేదా అధిక మోతాదులో తీసుకుంటే జీర్ణక్రియ మందగించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది భారంగా అనిపిస్తుందని పేర్కొంటున్నారు.

### సరైన విధంగా నానబెట్టాలి..

గోండ్ కతీరా నీటిలో నానిన తర్వాత జెల్‌లా మారుతుంది. ఇదే దాని చల్లదనానికి ప్రధాన కారణం. అయితే ఈ జెల్ ఆకృతి కొందరిలో జీర్ణక్రియను నెమ్మదింపజేస్తుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే దీన్ని సరైన విధంగా తీసుకోవడం అవసరమని సూచిస్తున్నారు. గోండ్ కతీరాను తీసుకునే ముందు ఒకటి నుంచి రెండు టీ స్పూన్ల మోతాదులో రాత్రంతా నీటిలో నానబెట్టాలని సూచిస్తున్నారు. తరువాత తయారైన జెల్‌లో ఒకటి నుంచి రెండు టేబుల్ స్పూన్ల వరకు తీసుకోవచ్చు. దీన్ని తగినంత ద్రవాలతో కలిపి తీసుకోవడం మంచిదని చెబుతున్నారు. అయితే పొడిగా నేరుగా తినకూడదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అలాగే గోండ్ కతీరా అందరికీ ఒకేలా అనుకూలించదని కూడా నిపుణులు చెబుతున్నారు. కడుపు ఉబ్బరం, ఐబీఎస్, తరచుగా గ్యాస్ సమస్యలు ఉన్నవారు జాగ్రత్తగా తీసుకోవాలని సూచిస్తున్నారు. అలాగే తక్కువ బీపీ ఉన్నవారు, ఇప్పటికే అధిక ఫైబర్ ఆహారం తీసుకునేవారు, జీర్ణక్రియ నెమ్మదిగా ఉండేవారు కూడా మోతాదుపై శ్రద్ధ పెట్టాలని చెబుతున్నారు. రోజంతా తక్కువ నీరు తాగే అలవాటు ఉన్నవారికి కూడా ఇది అసౌకర్యం కలిగించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

# సంక్షోభంలోకి నెట్టి ఉచిత సలహాలా



జఫర్గఢ్ ప్రతినిధి, మే 22, (తరంగాలు): డబుల్ ఇంజిన్ సర్కార్ పాలిస్తున్న రాష్ట్రాల్లో పాలన అద్భుతం అంటూ ఐదు రాష్ట్రాల ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్రమోదీ ఊదరగొట్టారు. కేంద్రంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయుగంలో నడుస్తున్నదని, త్వరలోనే ప్రపంచ ఆర్థిక అగ్రగామి దేశంగా భారత్ ఎదుగుతుందని కొందరు మేధావులు విశ్లేషణలతో చెప్పుకొచ్చారు. ఎన్నికల మాయలో పడిన ప్రజలు ఓట్లను వేసి గెలిపిస్తే వారం తిరగకముందే.. మోదీ అసలు సంగతి బయటపెట్టారు. దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నదని, ప్రజలు పొదుపు సూత్రాలు పాటిస్తూ దేశభక్తిని చాటుకోవాలంటూ సలహాలు ఇస్తున్నారు. 12 ఏండ్ల తన పాలనతో దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ... సమస్యకు పరిష్కారం చెప్పకుండా, ప్రజలకు నీతి వచనాలు బోధించడం విడ్డూరం.

దేశంలో అన్ని రంగాల్లో పరుగులు పెడుతూ ఆర్థిక వ్యవస్థ స్వర్ణయుగంలో నడుస్తున్నదని చెప్పిన వారు, ఇప్పుడు ప్రజలకు షాక్ ఇచ్చారు. మోదీ చేసిన తొమ్మిది సూచనలపై సామాన్య ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పెట్రోల్, డీజిల్ వాడకం తగ్గించాలని, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేయాలని, బంగారం కొనవద్దని, విదేశీ టూర్లు, డెస్టినేషన్ వెడ్డింగ్‌లపై మోజులు వదిలిపెట్టాలని, మధ్యతరగతి వర్గాలు విదేశీ వస్తువుల పట్ల ఆసక్తిని వదులుకోవాలని, సొంత వాహనాలు వదిలి మెట్రో, బస్సుల్లో తిరగాలని, వంట నూనెలు, ఎరువుల వాడకాన్ని తగ్గించాలని, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ మీటింగ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వాలనేది మోదీ సలహాలు. దేశభక్తి పేరుతో భౌతిక, అభౌతిక అంశాలను జోడించడం గాల్లో దీపం పెట్టి ఆరిపోకుండా ప్రార్థన చేయడం లాంటిదే.

దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిన మోదీ పాలనలో రాజకీయ నేతలు, ధనవంతులు, బడా కార్పొరేట్ కంపెనీల యజమానులకు మోదీ సూచనలు ఎందుకు చేయడంలేదు? ప్రభుత్వ ప్రాజెక్టుల్లో అవినీతి పర్సంటేజ్‌లు తీసుకోకపోవడం, రాజకీయ నేతలు పెట్రోల్, డీజిల్ వినియోగాన్ని తగ్గించి, ఎలక్ట్రిక్ వాహనాలు వాడటం, ఎన్నికల సమావేశాలు, బహిరంగ సభల పేరుతో దుబారా చేయకపోవటం, ప్రధాని, కేంద్రమంత్రులు, ముఖ్యమంత్రులు, రాష్ట్ర మంత్రులు విదేశీ పర్యటనలు నిలిపివేయడం వంటి చర్యలు ఎందుకు తీసుకోవద్దు? ప్రజల సొమ్ముతో విలాసవంతమైన సౌకర్యాలు అనుభవించకుండా వారి నెలవారి ఖర్చులను రాజకీయ నాయకులు తగ్గించుకోవాలి. పూర్తిగా వదులుకోవాలి. పాలకులు కూడా ప్రజారవాణా వ్యవస్థను వాడుకోవాలి.

బంగారం కొనుగోలు చేయొద్దంటూ చెప్పడం విడ్డూరం. బంగారం, వెండి, మద్యం, పెట్రోల్, డీజిల్, ఇతర విలువైన విలాస వస్తువుల విషయంలో వాటి డిమాండ్ ఎప్పుడూ తగ్గదు. ఇది కాదనలేని ఆర్థిక సూత్రం. దీన్ని మోదీ ప్రభుత్వం కూడా బాగా తెలుసు. ప్రజల సొమ్మును ముక్కు పిండి వసూలు చేయాలని ఆ వస్తువుల ధరలు పెంచింది. ఇప్పటికే డాలర్‌తో రూపాయి మారకం విలువ రికార్డు స్థాయిలో దిగజారింది.మోదీ సూచించిన తొమ్మిది సూత్రాలు దేశంలో మరో విపత్కర పరిస్థితికి దారితీయవచ్చు. పెద్ద కంపెనీలు వస్తువుల కృత్రిమ కొరతను కల్పించే ప్రమాదమున్నది. ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా వస్తు సరఫరా లేకపోవడంతో ధరలు పెంచి లాభాలు పొందే అవకాశమున్నది. దాంతో ద్రవ్యోల్బణం పెరిగి దేశ ఆర్థిక వ్యవస్థకు, ప్రజల ఆదాయానికి, కార్పొరేట్ కంపెనీల ఆదాయానికి మధ్య తీవ్రమైన వ్యత్యాసాన్ని సూచిస్తూ ఊహించని నష్టాన్ని కలగజేస్తుంది.

# బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిననాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి

- ఘనంగా జరిగిన రామ్ రెడ్డి వెంకట్ రెడ్డి 83వ జయంతి
- డిసిసిబి మల్లిబాబు యాదవ్,గుజ్జర్లపూడి రాంబాబు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో** : పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి అని, వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు రాంరెడ్డి 83వ జయంతి సందర్భంగా లింగాల క్రాస్ రోడ్ లోని రాం రెడ్డి వెంకట రెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్ టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం రవి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతోమంది రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో కీర్తిశేషులు అయినప్పటికీ రాంరెడ్డి పేరు మాత్రం కొంతకాలం మాత్రమే తలుచుకుంటున్నామని, కానీ రాంరెడ్డి అంటే ఒక బ్రాండ్ లాగా ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహనీయుడు మన రాంరెడ్డి వెంకటరెడ్డి అని, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలంటే పదిమందికి ఉపయోగపడే మంచి పని చేయాల్సి ఉంటుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పదవిని అనుభవించి కూడా సామాన్యమైన జీవితం గడిపిన వ్యక్తి, నిస్వార్ధ రాజకీయంతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారిని ఆదర్శంగా తీసుకుని యువత బాధ్యతతో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామనాథం, రాయల లక్ష్మయ్య, గ్రామ సర్పంచులు జి రెడ్యా జి భాషా, ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్. కోటేశ్వరరావు, సుమన్ కోటి, అంబడిపూడి సత్యం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు, ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్ర రావు, దుద్దుకూరు నాగేశ్వరరావు పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య సింగం వెంకన్న మాజీ ఎంపీపీ రాందాస్, బానోతులాల, పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు సొసైటీ డైరెక్టర్లు పాలకవర్గ సభ్యులు, రాంరెడ్డి వెంకట రెడ్డి అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# చైన్ స్నాచింగ్ కు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగ అరెస్ట్

- టౌన్ ఏసీపీ రమణమూర్తి, అర్బన్ సీఐ భాను ప్రకాష్



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : ఒంటరి మహిళలను లక్ష్యంగా చేసుకుని నగరంలో చైన్ స్నాచింగ్ పాల్పడుతున్న అంతరాష్ట్ర నిందితుడిని ఖమ్మం అర్బన్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. శనివారం ఖమ్మం ఖానాపురం హవెలి పోలీసుల ఆధ్వర్యంలో శ్రీ శ్రీ సర్కిల్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు నెంబర్ లేని పల్సర్ మోటార్ సైకిల్ పై ఓ వ్యక్తి అనుమానాస్పదంగా పోలీసులను చూసి పారిపోతుండగా పోలీసులు పట్టుకొని విచారించినట్లు తెలిపారు. అతను గుంటూరు జిల్లా, నల్లపాడు గ్రామం,అంకిరెడ్డి పాలెం చెందిన అంతరరాష్ట్రా దొంగ పట్నాల వెంకట దుర్గ ప్రభు అలియాస్ అఖిల్ 29 సం,, జిమ్ ట్రైనర్ గా గుర్తించారు. శుక్రవారం నగరంలోని శ్రీరాం నగర్ రోడ్డు నెం. 7లో ఒక మహిళ ఆటో దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఆమె మెడలో బంగారు చైన్ ను గమనించి ఎలాగైనా లాక్కొని దొంగతనం చేయాలని నిర్ణయించుకుని, తనని ఎవరు గుర్తు పట్టకుండా ముఖానికి ఖర్చీఫ్ కట్టుకుని, తన మోటార్ సైకిల్ గుర్తు పట్టకుండా వుండేందుకు నెంబర్ లేకుండా, పల్సర్ అనే పేరు కనిపించకుండా అట్టి పేరుపై తెల్లటి స్టిక్కర్ అంటించి, మహిళ ప్రక్కనే తన మోటార్ సైకిల్ ను ఆపి, ఒక్కసారిగా మహిళ వద్దకు వెళ్ళి చంపుతానని గట్టిగా బెదిరించి మెడలో వున్న చైన్ బలవంతంగా లాక్కొని పారిపోతూ...తన మోటార్ సైకిల్ ఎక్కే క్రమంలో తను లాక్కొన్న చేతిలోని బంగారు చైన్ జారీ క్రింద పడినది. బాధితురాలు ఫిర్యాదుపై ఖానాపురం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు తెలిపారు సిఐ భాను ప్రకాష్ తెలిపారు. తిరిగి శనివారం మరలా అదేవిధంగా ఒంటరి మహిళలను, వృద్ధులను లక్ష్యంగా చేసుకొని నేరాలకు పాల్పడాలని ఉద్దేశంతో ఖమ్మం కు వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కర్లపాలెం,పల్నాడు జిల్లా నర్సరావు పేట, ఒంగోలు జిల్లా అద్దంకి, గుంటూరు జిల్లా పొన్నూరు ఒంటరిగా వెళ్తున్న మహిళల లను లక్ష్యం గా మెడలో నుండి గొలుసులు లాక్కొని పోగా, ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాలలో నిందుతుడిని చూస్తే గుర్తు పడతారని, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఒంటరిగా వున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని వారి మెడలలో గొలుసులు దొంగతనం చేద్దామని ఖమ్మం పట్టణం వస్తునట్లుగా నిందుతుడు తెలిపినాడని ఏసీపీ వివరించారు. ముఖ్యం గా తాను డబ్బులు లోన్ తీసుకున్న ఈ ఎం ఐ లు కట్టడానికి, తన కుటుంబాన్ని పోషించడానికి, తన విలాసవంతమైన జీవితానికి తనకు వచ్చిన డబ్బు సరిపోక పోవడంతో నేను ఎలాగైనా సులబంగా డబ్బు సంపాదించాలని అనుకుని ఒంటరిగా వెళ్తున్న మహిళల మెడలో నుండి గొలుసులు లాక్కెళ్లలాని నిర్ణయించుకుని నేరలకు పాల్పడినట్లు తెలిపారు. ఒంటరి మహిళలు,వృద్ధులు ఇలాంటి నేరగాళ్ళ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ తెలిపారు.

# పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్ ,మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ల అభినందన సభను విజయవంతం చేయండి

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి



తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : మే 24 న ఖమ్మం లో అభినందన సభను జయప్రదం చేయవలసిందిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు.నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ మే 24 న(ఆదివారం) న ఉదయం 11.00 గంటలకు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ సుడా చైర్మన్, మహ్మద్ ఖాదర్ బాబా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ల అభినందన సభ ఎస్సార్ గార్డెన్ లో జరుగుతుందని,జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ర్యాలీ గా బయలుదేరి ఎస్ ఆర్ గార్డెన్స్ లో అభినందన సభ కార్యక్రమానికి ప్రేమతో ఆహ్వానిస్తూ ఉన్నాము. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి ,పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి లు పాల్గొంటారని వీరితో పాటు శాసనసభ సభ్యులు,కార్పొరేషన్ చైర్మన్ లు పాల్గొననున్నారు. కావున జిల్లా కాంగ్రెస్ నాయకులు,కార్యవర్గ సభ్యులు,అనుబంధ సంఘ అధ్యక్షులు,కార్యవర్గ సభ్యులు,ప్రస్తుత , మాజి ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమమును విజయవంతం చేయగలరని శ్రేణులను పత్రికా ముఖంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ కోరారు.

# ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతోనే జిల్లా అభివృది






- జిల్లా కలెక్టర్ దివాకర్.టి.ఎస్
- ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పథకాలు విజయవంతంగా అమలు.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్టంలోనే ఖమ్మం జిల్లా ముందంజ

తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో : ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం తోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. శుక్రవారం స్థానిక భక్త రామదాసు కళా క్షేత్రంలో నిర్వహించిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర .టి.ఎస్ మాట్లాడుతూగత రెండున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, లక్ష్యాలను ప్రజలకు వివరించేందుకు 99 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించవచ్చని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు విజయవంతం కావాలంటే ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభ సమయంలో లబ్ధిదారులు ఇంటి నిర్మాణంలో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ, స్థానిక ప్రజాప్రతినిధుల సహకారం, ఇందిరా మహిళా శక్తి క్రింద బ్యాంకు రుణాలు కల్పన వంటి చర్యలతో పనులు వేగవంతమయ్యాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలోనే అత్యధికంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ఖమ్మం జిల్లాలో పూర్తయ్యాయని వెల్లడించారు. ఇటీవల నిర్వహించిన జాబ్ మేళాలో యువతకు పెద్ద సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పనిచేస్తే జిల్లా మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఇటీవల ఎన్నికైన సర్పంచులు, మున్సిపల్ వార్డు సభ్యులు ప్రజలకు మరింత చేరువై సేవలు అందించాలని సూచించారు.ఖమ్మం జిల్లాలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రతి ప్రజాప్రతినిధి వేసవి కాలంలో ఎక్కువ సంఖ్యలో చలివేంద్రాలు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని విస్తృత స్థాయిలో మొక్కలు నాటాలని, పారిశుధ్యాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకోవాలని తెలిపారు. పారిశుధ్య చర్యలతో సీజనల్ వ్యాధులను తగ్గించవచ్చని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఇంటర్ వరకు విస్తరించనున్నట్లు, పాఠశాల విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించ నున్నట్లు చెప్పారు. వికలాంగ విద్యార్థులకు బ్యాటరీ ఆధారిత వాహనాల పంపిణీ కార్యక్రమాన్ని కూడా త్వరలో ప్రారంభించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. అంతకు ముందుకు ఖమ్మం జిల్లా స్థాయి శాఖల అధికారులు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రజలు లబ్ధిపొందుతున్న వివరాలను వెల్లడించారు. రాబోయే ప్రభుత్వ పథకాలను ప్రజలకు కలెక్టర్ సంపూర్ణంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మున్సిపల్ చైర్‌పర్సన్‌లు, గ్రామ సర్పంచ్ లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో రోజూ పెరుగన్నం తినండి.. ఎన్నో అద్భుతమైన లాభాలను పొందవచ్చు

। వేసవికాలంలో శరీరానికి చల్లదనం ఇచ్చే ఆహారాలను తీసుకోవడానికి ప్రజలు ఎక్కువగా ఇష్టపడతారు. అలాంటి ఆహారాల్లో పెరుగన్నం ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. తేలికగా జీర్ణమయ్యే ఈ సంప్రదాయ వంటకం వేడికాలంలో శరీరానికి ఉపశమనం కలిగించడమే కాకుండా పొట్టకు కూడా హాయిని ఇస్తుంది. అయితే రెండు వారాల పాటు ప్రతిరోజూ పెరుగన్నం తింటే శరీరంలో ఎలాంటి మార్పులు చోటుచేసుకుంటాయో తెలుసుకోవాలనే ఆసక్తి చాలామందిలో ఉంటుంది. నిపుణుల ప్రకారం, ఇది జీర్ణక్రియ నుంచి హైడ్రేషన్ వరకు పలు ప్రయోజనాలను అందిస్తుందని చెబుతున్నారు. పెరుగులో ఉండే ప్రోబయోటిక్స్ ఆరోగ్యకరమైన గట్ (జీర్ణ వ్యవస్థ) బ్యాక్టీరియాను పెంచడంలో సహాయపడతాయి. అందువల్ల పెరుగన్నం తరచూ తింటే జీర్ణక్రియ మెరుగుపడటంతోపాటు కడుపు ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలు తగ్గే అవకాశం ఉంటుంది. అన్నం మృదువుగా ఉండటం వల్ల వేసవిలో సులభంగా జీర్ణమవుతుంది. ఫెర్మెంటెడ్ ఫుడ్స్‌ను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం గట్ ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుందని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు.

### వేసవి సమస్యలను తగ్గిస్తుంది..

పెరుగన్నం సహజసిద్ధంగా శరీరానికి చల్లదనం అందించే ఆహారం. పెరుగులో నీటి శాతం ఎక్కువగా ఉండటంతోపాటు పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ కూడా ఉంటాయి. ఇవి శరీరంలో ద్రవాల సమతుల్యతను కాపాడటంలో సహాయపడతాయి. వేసవిలో డీహైడ్రేషన్, అలసట సమస్యలను తగ్గించడంలో పెరుగన్నం ఉపయోగపడుతుందని చెబుతున్నారు. దోసకాయ, కరివేపాకు వంటి పదార్థాలు కలిపితే మరింత చల్లదనం లభిస్తుంది. అంతేకాకుండా అధిక మసాలా లేదా నూనెతో చేసిన వంటకాలతో పోలిస్తే పెరుగన్నం తేలికగా ఉంటుంది.

THARANGALU DAILY NEWS
శనివారం, 23 మే , 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# ప్రజాపాలన లక్ష్యాల సాధనలో మహబూబాబాద్ జిల్లా ముందంజ: జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్





- మత్తు పదార్థాలు, బాల్యవివాహాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలి,
- పంట మార్పిడి విధానం ద్వారా రైతులకు అధిక లాభాలు, సేంద్రీయ వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలి,
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో మహబూబాబాద్ జిల్లా 6వ స్థానం
- మక్కజొన్న, వరిధాన్యం కొనుగోలు తరలింపులో రికార్డు స్థాయిలో జిల్లా,
- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వచ్చిన పెన్షన్ దరఖాస్తులన్నీ పరిశీలించి సిద్ధంగా ఉన్నాము,
- 7540 స్వయం సహాయ బృందాలకు వడ్డీ లేని రుణాల చెక్కుల పంపిణీ
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్

మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, మే. 22,తరంగాలు:శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి ప్రజా పాలన సమావేశం ఇన్చార్జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు అధ్యక్షతన నిర్వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ స్నేహ శబరిష్. హాజరయ్యారు,ఈ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ... ఆలపించి, ముఖ్యమంత్రి గారి సందేశం చదివి వినిపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.సభా ప్రాంగణం లో రెండు పడకల గదుల నిర్మాణం, ఆయిల్ పామ్, వ్యవసాయ, పరిశ్రమలు వైద్య ఆరోగ్యశాఖ, ఇండియన్ రెడ్ క్రాస్, చేనేత వస్త్రాల, తదితర శాఖల ఆధ్వర్యంలో స్టాల్స్ ను ఏర్పాటు చేశారు,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు జిల్లాలో అమలు, జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం పై చర్చ ప్రస్తుతం అలాగే నూతన పథకాలు 99 రోజుల యాక్షన్ ప్లాన్ అమలు చేస్తున్న విధానంపై సమావేశం కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్,మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు చేరువగా పాలన అందించడానికి క్షేత్రస్థాయిలో జవాబుదారితనం పారదర్శకత తో కూడిన మెరుగైన పాలనను ప్రజా అభిప్రాయానికి ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రజలకు సామాజిక న్యాయ ఆర్థిక సాధికారిక లక్ష్యంగా జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో సేవలు అందించడం జరుగుతుందన్నారు,ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక దరఖాస్తులు డిజిటలైజ్ చేసి సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిలో రాష్ట్రంలో జిల్లా ఆరవ స్థానంలో ఉందని, మిగిలిన లక్ష్యాలను వెంటనే పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నామన్నారు,రాష్ట్రంలో 10వ తరగతి పరీక్షా ఫలితాలలో ఐదవ స్థానంలో జిల్లా ఉందని, ఇంటర్మీడియట్ , వృత్తివిద్య కోర్సులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతామని అన్నారు,స్వీయ గణన, ఇండ్ల గణన సర్వేలు జిల్లా ప్రణాళిక ప్రకారం సర్వే కొనసాగుతుందని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఇవ్వాలని కోరారు, ఎస్ఐఆర్ మ్యాపింగ్లో వేగంగా జరుగుతుందని కలెక్టర్ తెలిపారు,పంట మార్పిడి విధానం పై రైతులకు అవగాహన కల్పించాలని, ఇతర వాణిజ్య పంటలు పామ్ ఆయిల్, తప్పు దినుసులు, సేంద్రీయ వ్యవసాయం, ఎరువులు, సెరికల్చర్, హార్టికల్చర్, పంటలపై రైతులకు అధిక లాభాలు వస్తాయని ఆ దిశగా రైతులు ముందుకు సాగాలన్నారు,యూరియా అధిక వాడకం వలన భూమి సారవంతం కోల్పోయి రైతులకు నష్టం కలుగుతుందని, నానో యూరియా సేంద్రియ ఎరువులు వాడాలన్నారు,జిల్లాలో గంజాయి డ్రగ్స్ మత్తుపదార్థాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని స్పెషల్ టీంలలో ఏర్పాటు చేయడం జరిగిందని, యువత బానిసలు కాకుండా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు, మత్తు పదార్థాల అమ్మకం నిలువలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు, బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొని జిల్లా స్పెషల్ టీం నిరంతరం నిఘా పెట్టడం జరిగిందని, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు,ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివిస్తే మంచి ఉద్యోగాలు వస్తాయని, తద్వారా కుటుంబ పోషణ బాధ్యతలు చూసుకోవడం జరుగుతుందని అన్నారు.అందుకే ఆడపిల్లలకు ఆర్థిక స్వేచ్ఛ ఇవ్వాలని తెలిపారు,జిల్లాలో నిరుద్యోగం పెరిగిపోయిందని ప్రతి ఒక్కరికి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు కల్పించడం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అందులో భాగంగానే జిల్లాలో సుమారు 6వేల మంది నిరుద్యోగులు తమ దరఖాస్తులను ఉపాధి కల్పన అధికారి దగ్గర నమోదు చేసుకున్నట్లు తెలిపారు,పదవ తరగతి పూర్తి అయిన వెంటనే వృత్తి విద్యా శిక్షణ తరగతులలో చేరి ఉపాధి పొందాలని తెలిపారు,డిఆర్డిఏ ఆధ్వర్యంలోని 562 కోట్ల 11 లక్షలు 6వేల931 మంది, మెప్మా 97 కోట్లు 33 లక్షల 48వేలు 609 సంఘాలకు వడ్డీ లేని రుణాలను మంజూరు చేయడం జరిగింది.రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి పథకం గృహజ్యోతి, సన్న వడ్లకు బోనస్, చేయూత పథకం, కల్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్, ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక బృందాలకు, వడ్డీ లేని రుణాలు మరియు ఇందిరమ్మ చీరల పంపిణీ, రేషన్ కార్డు, తదితర ఆరు గ్యారెంటీలకు పథకాల అమలుతో పాటు నూతనంగా ప్రవేశపెట్టిన అల్పాహార పథకం ( ప్రీ ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు) , ఇందిరమ్మ కుటుంబాలకు జీవితం బీమా పథకం, మధ్యాహ్న భోజన పథకం ఇంటర్మీడియట్ వరకు పొడిగింపు, ఇంటర్మీడియట్ చదివే దివ్యాంగులైన విద్యార్థులకు మోటర్ వాహనాల పంపిణీ, పంటల వైద్యుయకరణ, ప్రకృతి సేంద్రీయ వ్యవసాయం అమలు చేస్తున్న పథకాలపై అర్హులైన లబ్ధిదారులకు అందించడానిక జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు,ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్ కార్యక్రమంలో భాగంగా మార్చి 6 నుండి 15 వరకు పరిసరాల పరిశుభ్రత ప్రభుత్వ కార్యాలయాలలో ఫైళ్ళ క్లియరెన్స్, ఏప్రిల్ 6 నుండి 11 వరకు వయోవృద్ధులు, దివ్యాంగులు, మహిళలు బాలికలు ఆరోగ్య విషయంలో అవగాహన కార్యక్రమాలు,

ఏప్రిల్ 13 నుండి 18 వరకు రోడ్డు భద్రత హెల్మెట్ ధరించడం తదితర అంశాలపై ఏప్రిల్ 20 నుండి 25 వరకు సంక్షేమ కార్యక్రమాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశాలు, ఏప్రిల్ 27 నుండి మే 2 వరకు మత్తు పదార్థాలను నివారణ, బాల్యవివాహాల నిర్మూలించుటకు అవగాహన కార్యక్రమాలు, మే 4 నుండి 9 వరకు రైతు సంక్షేమ వారోత్సవాలు మే 11 నుండి 16 వరకు విద్య వారోత్సవాలు, ఘనంగా నిర్వహించడం జరిగిందని,

మే 18 నుండి 23 వరకు యువత క్రీడోత్సవం కొనసాగుతుందని, మే 25 నుండి 30 వరకు మహిళలందరికీ స్వయం సహాయక బృందాల సభ్యులకు పొదుపు చర్యలు తదితర అంశాలపై అవగాహన, జూన్ 1 నుండి 12 వరకు వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లాలో తీసుకోవలసిన చర్యలు నర్సరీలు పెంచడం, పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాల నిర్వహణ విజయవంతనికి ఇప్పటికే జిల్లా అధికారులకు పూర్తి బాధ్యతలు అప్పగించి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ తెలిపారు,మహబూబాబాద్ జిల్లా అన్ని పారామీటర్లలో ముందంజలో ఉందని మరింత అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కలెక్టర్ కోరారు,ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, (ఇన్చార్జి) అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పిడి హౌసింగ్ జెడ్పి సీఈవో పురుషోత్తం,మహబూబాబాద్, తొర్రూరు రెవెన్యూ డివిజనల్ అధికారులు క్రిష్ణవేణి, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, మహబూబాబాద్, డోర్నకల్, కేసముద్రం, మరిపెడ మున్సిపల్ చైర్పర్సన్లు, జిల్లాలోని అన్ని విభాగాల అధికారులు, స్వయం సహాయక బృందాలు, జిల్లాలోని అందరూ ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.



## కోటగడ్డ ఐకెపి సెంటర్ లో చల్లని తాగునీరు ఏర్పాటు

- రైతులకు హమాలీలకు అండగా ఉపసర్పంచ్



**ఇల్లందు ప్రతినిధి : మే 22 (తంరంగాలు):**

ఇల్లందు మండలం కోటగడ్డ లో తీవ్రమైన ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని, కోటగడ్డ (ఐకెపి) ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు , హమాలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కోటగడ్డ ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ మానవతా దృక్పథంతో చల్లని తాగునీటిని ఏర్పాటు చేసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఐకెపి కేంద్రానికి ధాన్యం తెచ్చే రైతులు, రాత్రింబవళ్లు కష్టపడే హమాలీ కార్మికులు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకే ఈ చిన్న ప్రయత్నం చేశామని తెలిపారు. గ్రామంలోని ప్రజల, రైతుల సంక్షేమమే తమ ప్రథమ ప్రాధాన్యతని, రాబోయే రోజుల్లో కూడా ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించినందుకు ఐకెపి సెంటర్ నిర్వాహకులు, అమాలీలు స్థానిక రైతులు ఉపసర్పంచ్ మేడ శ్రీనివాస్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, రైతులు కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిననాయకుడు రాంరెడ్డి వెంకటరెడ్డి

**83వ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు**





ఇల్లందు ప్రతినిధి మే 22, ( తరంగాలు): రాంరెడ్డి 83వ జయంతి సందర్భంగా లింగాల క్రాస్ రోడ్ లోని రాంరెడ్డి వెంకట రెడ్డి విగ్రహానికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, డి సి సి బి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేందర్, తోటకూరి శివయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ అరెం, రవి తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, ప్రజా హృదయ నేత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానాయకుడు రాంరెడ్డి వెంకట రెడ్డి అని, వారిని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త స్ఫూర్తిగా తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. ఎంతోమంది రాజకీయ నాయకులు ఈ ప్రాంతంలో కీర్తిశేషులు అయినప్పటికీ వారి పేరు మాత్రం కొంతకాలం మాత్రమే తలుచుకుంటున్నామని, కానీ రాంరెడ్డి అంటే ఒక బ్రాండ్ లాగా ఎవరికి ఏ కష్టం వచ్చినా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకున్న మహనీయుడు మన రాంరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోవాలంటే పదిమందికి ఉపయోగపడే మంచి పని చేయాల్సి ఉంటుందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిగా పదవిని అనుభవించి కూడా సామాన్యమైన జీవితం గడిపిన వ్యక్తి, నిస్వార్థ రాజకీయంతో ప్రజల గుండెల్లో గూడు కట్టుకున్న వ్యక్తి భౌతికంగా మన మధ్య లేకపోయినా వారిని ఆదర్శంగా తీసుకుని యువత బాధ్యతతో నడవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఇమ్మడి రామనాథం, రాయల లక్ష్మయ్య, గ్రామ సర్పంచులు జి.రెడ్యా, జి.భాషా, ఉప సర్పంచులు మేకల మల్లికార్జునరావు,కొమ్మినేని శ్రీనివాసరావు, యడ్లపల్లి బాబు, ఆర్. కోటేశ్వరరావు, సుమన్, కోటి, అంబడిపూడి సత్యం, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, పాటిబండ్ల ప్రసాద్ , బాదావత్ నాగరాజు, ఐతన బోయిన విట్టల్ రావు, ఉప్పుగండ్ల భద్ర రావు, దుద్దుకూరు నాగేశ్వరరావు, పోట్ల శ్రీకాంత్, ఏపూరి మల్లయ్య, సింగం వెంకన్న, మాజీ ఎంపీపీ రాందాస్, బానోతులాల, పుచ్చకాయల అప్పారావు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, రాంరెడ్డి వెంకట రెడ్డి అభిమానులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో రోల్ మోడల్ గా తెలంగాణ...

హైదరాబాద్,మే22 డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా... ప్రభుత్వ పౌర సేవల్ని మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఒక ప్రత్యేక కాంప్రహెన్సివ్ రోడ్మ్యాప్ను సిద్ధం చేస్తున్నామన్నారు. దిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఛార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) ఆధ్వర్యంలో శుక్రవారం నోవాటెల్ హెచ్ఐసీసీలో నిర్వహించిన 'డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ ÷నాన్స్ సమ్మిట్ 2026'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం గ్లోబల్ ఎకానమీ ఊహించని వేగంతో డిజిటల్ వైపు దూసుకుపోతోందని, సంప్రదాయ పద్ధతుల స్థానంలో వ్యవస్థను రీ-డ్గి÷న్ చేసే సరికొత్త డిజిటల్ ఈక్వేషన్స్ తెరపైకి వచ్చాయన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ కు అనుగుణంగా మార్పుల్ని అందిపుచ్చుకునే దేశాలకే భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రపంచం లోనే అతిపెద్ద డిజిటల్ ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందన్నారు. డిజిటల్ పేమెంట్స్ నుంచి డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వరకు... మనం సాధిస్తున్న పరివర్తనను ప్రపంచం ఆసక్తిగా గమనిస్తోందన్నారు. ఈ గ్లోబల్ డిజిటల్ ట్రాన్స్ ఫర్మేషన్ లో భారత్ సాధిస్తున్న ప్రగతికి తెలంగాణ ఒక గ్రోత్ ఇంజన్ లా మారిందన్నారు. భావితరాల అవసరాలకు అనుగుణంగా నెక్ట్స్ జనరేషన్ ఇన్నోవేషన్స్, టాలెంట్, ఎకనామిక్ గ్రోత్.. ఈ మూడింటినీ నడిపించే ఒక బలమైన ఎకోసిస్టంను ఇప్పటి నుంచే అభివృద్ధి చేస్తున్నామన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో మన వాటాను10 శాతానికి చేర్చాలనే సంకల్పంతో ముందుకెళు న్నామన్నారు. ఒకప్పుడు కేవలం సంప్రదాయ బుక్ కీపింగ్, అకౌంట్స్ ఆడిటింగ్కే పరిమితమైన సీఏలు.. నేడు కార్పొరేట్ సంస్థలకు 'స్ట్రాటజిక్ బిజినెస్ అడ్వైజర్స్'గా రూపాంతరం చెందారన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ తదితర ఎమర్జింగ్ టెక్నాలజీస్ వల్ల ÷నాన్స్ రంగంలో సరికొత్త అవకాశాలు... అదే స్థాయిలో సైబర్ మోసాలు, డీప్ఫేక్స్, సైబర్ అరెస్ట్, క్రిఎ÷-టో ఫ్రాడ్స్ తదితర సవాళ్లు కూడా తెరపైకి వచ్చాయన్నారు. ఇలాంటి తరుణంలో సీఏలు కేవలం ÷నాన్షియల్ ఆడిటింగ్కే పరిమితం కాకుండా... 'సైబర్ అష్యూరెన్స్'కూ ప్రాధాన్యమివ్వాల్సిన అవసరముందన్నారు. మారుతున్న ట్రెండ్స్ కు స్కిల్లింగ్, అప్ స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ పై దృష్టి సారించాలని సూచించారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఅండ్ఏజీ ఆనంద్ మోహన్ బజాజ్, సెర్ట్ ? ఇన్ జాయింట్ డైరెక్టర్ అభిషేక్ సోలంకి, ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ ఇన్వెస్టిగేషన్ రాజగోపాల్ శర్మ, సెబీ సీజీఎం సాహిల్ మాలిక్, తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ హర్షవర్ధన్, ఆర్బీఐ సీజీఎం శైలజా రాణి జంపాల, ఎన్ ఎస్ ఈ సీఐఎస్వో రాజేష్ థాపర్, డేటా సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సీఈవో వినాయక్ గాడ్సే తదితరులు పాల్గొన్నారు.

## మక్కరైతుల బొక్కబోర్లా

- కొనుగోళ్లు లేక నానా తంటాలు



నిజామాబాద్, మే22 నిజామాబాద్, కామారెడ్డి జిల్లాలో మక్కలు, జొన్న రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారింది. మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో జరగాల్సిన కొనుగోళ్లు ముందుకు కదలడం లేదు. అనుమతులు రాకపోవడంతో కొనుగోళ్ల ప్రక్రియనే చేపట్టలేదు. మే 20 నుంచి జొన్న కొనుగోళ్లకు మార్క్‌ఫెడ్ ఏర్పాటు చేసింది. ఇప్పటికే మార్కెట్ యార్డుల్లో నెలల తరబడి పంట ఉత్పత్తులతో రైతులు పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. మక్క రైతుల పరిస్థితి దయనీయంగానే చేరింది. కొనుగోళ్లు తూతూ మంత్రంగా చేపట్టి చేతులు ఎత్తేశారు. రూ.2400 కనీస మద్ధతు ధర అన్నది ఎక్కడా అమలు కావడం లేదు. మక్క రైతులు బాధలకు ప్రభుత్వం స్పందించడం లేదు. మార్క్‌ఫెడ్ అధికార యంత్రాంగం చేతులు ఎత్తేసినట్లే కనిపిస్తోంది. కొనుగోళ్ల విషయంపై మౌనం పాటిస్తోంది. ప్రైవేటు కొనుగోళ్లు మినహాయించగా 8లక్షల 65వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 6లక్షల 29వేల 915 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా 739 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.అన్ని చోట్ల కేంద్రాలను తెరిచారు. ప్రస్తుతం 653 చోట్ల కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. 86 చోట్ల కొనుగోళ్లు పూర్తయ్యాయి. కామారెడ్డి జిల్లాలో 5లక్షల 11వేల మెట్రిక్ టన్నులు ధాన్యం సేకరించేందుకు టార్గెట్ పెట్టుకున్నారు. ఇప్పటి వరకు 3లక్షల 14వేల 589 మెట్రిక్ టన్నులు సేకరించారు. 42వేల 225 మంది రైతుల నుంచి రూ.751.55 కోట్లు చెల్లింపులు పూర్తి చేశారు. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 414 కొనుగోలు కేంద్రాలు ప్రతిపాదించారు. అన్ని చోట్ల కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా 329 కేంద్రాల్లో ప్రస్తుతం కొనుగోళ్లు జరుగుతున్నాయి. 67 చోట్ల కొనుగోళ్లు పూర్తి కావడంతో మూసేశారు. ఆర్భాటంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం తప్ప కొనుగోళ్లు జరగక రైతులు కల్లాలవద్దనే పడిగాపులు పడుతున్నారు. కొన్నిచోట్ల ధాన్యం తూకం వేసి మూడు రోజులైనా, లారీలు వస్తలేవని సంచులు తీసుకుని పోవడం లేదు. తూకం వేసిన బస్తాలు ఎండల్లోనే ఎండిపోతున్నాయి. డ్రైవర్లకు రూ.2 ఇస్తేనే లారీలు వస్తాయని చెబితే దానికీ ఒప్పుకున్న రైతులు అందుకు కూడా సరే అంటున్నారు.. అయినా లారీలు వస్తలేవని అంటున్నారు.

## విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం

- తొలిసారిగా ఏర్పాటు చేసిన ఎపి ప్రభుత్వం
- లాంఛనంగా ప్రారంభించిన హోంమంత్రి అనిత

విశాఖపట్నం,మే22 విశాఖలో హోంగార్డు ఆరోగ్య బీమా సహాయ కేంద్రం శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో హోం మంత్రి వంగలపూడి అనిత పాల్గొని కేంద్రాన్ని ప్రారంభించారు. దేశంలోనే మొదటిసారిగా హోంగార్డులకు ప్రత్యేక ఆరోగ్య బీమా సౌకర్యాన్ని ప్రభుత్వం అందిస్తోంది. సుమారు రూ.33 లక్షల వరకు బీమా కవరేజ్‌ను పొందవచ్చు. హోం మంత్రి అనిత ప్రోత్సాహంతో మొదటి విడతగా 975 మంది హోంగార్డులకు ఆరోగ్య బీమాను అందించనున్నారు. ఈ బీమా పథకం కింద భర్త, భార్య, ఇద్దరు పిల్లల వరకు కవరేజ్ ఉంటుంది. ఈ సందర్భంగా హోం మినిస్టర్ అనిత మాట్లాడుతూ.. పోలీసు వారికి వర్తించే ఆరోగ్య భద్రత.. హోంగార్డులకు వర్తించకపోవడం, వారి వేతనాలు తక్కువగా ఉండటం వంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ప్రతి ఏడాది రూ.3 లక్షల నుంచి రూ.33 లక్షల వరకు ఆరోగ్య బీమా సౌకర్యం అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. దీని ద్వారా సుమారు 3,140 మంది లబ్ధి పొందనున్నారని తెలిపారు. హోంగార్డుల నుంచి ఒక్క రూపాయి కూడా తీసుకోకుండా పూర్తి ఉచితంగా ఈ బీమా సదుపాయాన్ని అందిస్తున్నామని తెలిపారు. విధుల్లో మరణించిన హోంగార్డుల కుటుంబాలకు తిరిగి ఉద్యోగం కల్పించే పరిస్థితి లేనందున.. ఆ కుటుంబాలకు ఏ కష్టం వచ్చినా ఈ ఆరోగ్య బీమా ఎంతో సహాయపడుతుందని హోం మంత్రి అనిత వివరించారు.

## అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతం

చాందీపూర్,మే22 స్వల్పశ్రేణి లక్ష్యాలను ఛేదించే అగ్ని-1 బాలిస్టిక్ క్షిపణ పరీక్ష విజయవంతమైంది. ఒడిశా తీరంలోని చాందీపూర్‌లోనున్న ఇంటిగ్రేటెడ్ టెస్ట్ రేంజ్ నుంచి వ్యూహాత్మక దళాల కమాండ్ (ఎస్ఎఫ్‌సీ) ఆధ్వర్యంలో శుక్రవారంనాడు ఈ క్షిపణ పరీక్ష జరిగింది. ఉపరితలం నుంచి ఉపరితలం పైకి దాడి చేసే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి పరీక్షను ఎస్ఎఫ్‌సీ విజయవంతంగా ప్రయోగించి నట్టు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ పరీక్షతో అన్ని కార్యాచరణ, సాంకేతిక పరిమితులను విజయవంతంగా ధ్రువీకరించినట్టు పేర్కొంది. గత ఏడాది జూలైలోనూ ఇదేతరహా పరీక్షను డీఆర్‌డీఓ విజయవంతంగా నిర్వహించింది. ఈ క్షిపణి 700 నుంచి 1,200 కిలోమీటర్ల లక్షాలను సునాయాసంగా ఛేదించగలదు. అణ్వాయుధాలను మోసుకెళ్లే శక్తివంతమైన క్షిపణిగా దీనిని డీఆర్‌డీఓ అభివృద్ధి చేసింది. కాగా, ఈనెల మే 8న అడ్వాన్స్ అగ్ని మిజైల్‌ను ఒడిస్సాలోని అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి ఇండియా విజయవంతంగా పరీక్ష చేసింది. మల్టిపుల్ ఇండిపెండెంట్లీ టా÷-గ్గ÷టెడ్ రీ-ఎంట్రీ వెహికల్ సిస్టమ్ (ఎంఐఆర్‌వీ)తో ఈ క్షిపణి పరీక్ష నిర్వహించారు. వేర్వేరు ప్రదేశాల్లో ఉన్న బహుళ లక్ష్యాలను ఈ క్షిపణి విజయవంతంగా ఛేదించింది. ఇండియాకు పెరుగుతున్న ముప్పు అవకాశాలను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు అవసరమైన సన్నద్ధతను ఎంఐఆర్‌వీ చాటిచెప్పిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ డీఆర్‌డీఓను ప్రశంసించారు.

## సిరిసిల్ల జిల్లాలో విషాద ఘటన

రాజన్న సిరిసిల్ల,మే22 సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. స్నేహితులతో కలిసి సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు ఇంటర్ విద్యార్థులు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. సిరిసిల్ల పట్టణం శాంతి నగర్‌కు చెందిన ఎదురుగట్ల హరిచరణ్ గౌడ్ (17), వేములవాడ మండలం చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీకి చెందిన అల్లం మణికంఠ (17 ), తన స్నేహితులతో కలిసి ఈతకోసం సిరిసిల్ల శివారులోని మానేరు వాగులోని నీటిగుంటలోకి దిగారు. ఈతరాకపోవడంతో మణికంఠ, హరి చరణ్ గౌడ్ నీట మునిగి గల్లంతయ్యారు. భయాందోళనతో తోటి స్నేహితులు కేకలు వేసి స్థానికులకు సమాచారం అందించారు. అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీస్ అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని మణికంఠ, హరిచరణ్ గౌడ్‌లో మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు బాలురు మృతి చెందడంతో తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య, పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి పరామర్శించి ఓదార్చారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తంగళ్లపల్లి ఎస్ఐ ఉపేంద్ర చారి తెలిపారు.

# గ్రామాల్లో తగ్గిపోతున్న సహజ ఆహార అలవాట్లు

- మారుతున్న జీవనశైలితో దూరమవుతున్న సంప్రదాయ భోజనం
- ఆరోగ్యంపై పెరుగుతున్న ప్రభావం
- మళ్లీ సహజ ఆహారాల వైపు అడుగులు అవసరం



డెస్క్, మే 22 ఒకప్పుడు గ్రామీణ జీవితం అంటే సహజత్వానికి ప్రతీకగా ఉండేది. ఇంట్లో పండిన ధాన్యాలు, పొలాల్లో పండిన కూరగాయలు, రసాయనాలు లేని ఆహారం గ్రామాల ప్రత్యేకతగా కనిపించేది. జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు వంటి చిరుధాన్యాలు గ్రామీణ ప్రజల దైనందిన ఆహారంలో ముఖ్య భాగంగా ఉండేవి. ఉదయం నుంచి రాత్రి వరకు శారీరక శ్రమ చేసే ప్రజలకు ఇవే శక్తినిచ్చేవి. కానీ కాలం మారుతున్న కొద్దీ గ్రామాల్లో కూడా ఆహార అలవాట్లు పూర్తిగా మారిపోతున్నాయి. సహజ ఆహారాలకు బదులుగా తక్షణం సిద్ధమయ్యే పదార్థాలు, బయట ఆహారం, రసాయనాలతో తయారయ్యే పదార్థాలు ఎక్కువవుతున్నాయి. ఇప్పటి గ్రామాల్లో కూడా నగరాల ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఇంట్లోనే తయారయ్యే అల్పాహారాలు ఇప్పుడు ప్యాకెట్లలో వచ్చే పదార్థాలకు మారిపోయాయి. పిల్లలు నుంచి పెద్దల వరకు చిరుధాన్యాల కంటే తెల్లబియ్యం, వేయించిన పదార్థాలు, శీతల పానీయాలపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. సహజంగా లభించే ఆహారాల స్థానంలో రంగులు, రసాయనాలు కలిపిన పదార్థాలు గ్రామాల్లోకి వేగంగా చేరుతున్నాయి. ఇది కేవలం ఆహారపు మార్పు మాత్రమే కాదు, గ్రామీణ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్న ప్రమాదకర పరిస్థితి.

సహజ ఆహార అలవాట్లు తగ్గిపోవడంతో గ్రామాల్లో కూడా జీవనశైలి వ్యాధులు పెరుగుతున్నాయి. ఒకప్పుడు గ్రామాల్లో అరుదుగా కనిపించే మధుమేహం, రక్తపోటు, ఊబకాయం వంటి సమస్యలు ఇప్పుడు సాధారణమవుతున్నాయి. శారీరక శ్రమ తగ్గిపోవడం, పోషక విలువలు లేని ఆహారం ఎక్కువ కావడం వల్ల చిన్న వయసులోనే ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా పిల్లల్లో రోగనిరోధక శక్తి తగ్గిపోవడం ఆందోళన కలిగిస్తోంది. చిరుధాన్యాలు, పాతకాలపు ఆహారాల్లో ఉన్న పోషక విలువలను మర్చిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. జొన్న రొట్టెలు, రాగి సంగటి, సజ్జ రొట్టెలు, పెసర పప్పు, ఇంట్లో తయారయ్యే పచ్చళ్లు, నెయ్యి వంటి పదార్థాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. కానీ ఇప్పుడు గ్రామాల్లో కూడా ఈ ఆహారాలు పండుగలకే పరిమితమవుతున్నాయి. రోజువారీ జీవితంలో వీటి వినియోగం తగ్గిపోవడం భవిష్యత్ తరాల ఆరోగ్యానికి ముప్పుగా మారుతోంది.

ఆహార అలవాట్ల మార్పుకు ప్రకటనల ప్రభావం కూడా

**(సంపాదకీయం)**

ప్రధాన కారణంగా మారింది. రంగురంగుల ప్రకటనలు, త్వరగా సిద్ధమయ్యే పదార్థాల ప్రచారం గ్రామీణ ప్రజలను ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా పిల్లలు బయట లభించే పదార్థాలపై ఆకర్షితులవుతున్నారు. ఇంట్లో తయారయ్యే ఆహారం కంటే ప్యాకెట్లలో వచ్చే పదార్థాలకే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇది కుటుంబ ఆహార సంస్కృతిని కూడా క్రమంగా మార్చేస్తోంది. గ్రామాల్లో వ్యవసాయ పద్ధతులు మారడం కూడా సహజ ఆహారాల తగ్గుదలకు కారణమైంది. ఒకప్పుడు కుటుంబ అవసరాలకు అనుగుణంగా వివిధ పంటలు పండించేవారు. ఇప్పుడు ఎక్కువ లాభాల కోసం ఒకే రకమైన పంటలపై ఆధారపడుతున్నారు. దీని వల్ల ఇంటి అవసరాలకు ఉపయోగపడే సహజ ధాన్యాల ఉత్పత్తి తగ్గిపోతోంది. మార్కెట్‌పై ఆధారపడే పరిస్థితి పెరుగుతోంది.

పిల్లలకు చిన్నప్పటి నుంచే సహజ ఆహారాల ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన అవసరం ఉంది. పాఠశాలల్లో కూడా పోషకాహారంపై అవగాహన పెంచాలి. ఇంట్లో పెద్దలు తీసుకునే ఆహార అలవాట్లే పిల్లలపై ప్రభావం చూపుతాయి. అందుకే కుటుంబ స్థాయిలోనే మార్పు రావాల్సిన అవసరం ఉంది. వారానికి కనీసం కొన్ని రోజులు అయినా చిరుధాన్యాలతో తయారయ్యే ఆహారం తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా సహజ ఆహారాలపై మళ్లీ ఆసక్తి పెరుగుతోంది. నగరాల్లో కూడా చాలా మంది చిరుధాన్యాల వైపు మళ్లుతున్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే పాతకాలపు ఆహారాలే ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. కానీ ఆశ్చర్యకరంగా గ్రామాల్లో మాత్రం ఈ ఆహారాల వినియోగం తగ్గిపోవడం బాధాకరమని ఆహార నిపుణులు అంటున్నారు.

ప్రభుత్వాలు కూడా చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. పాఠశాల భోజనాల్లో, ప్రజా పంపిణీ వ్యవస్థలో సహజ ధాన్యాలను చేర్చే ప్రయత్నాలు జరుగుతున్నాయి. రైతులకు ప్రోత్సాహకాలు అందించి చిరుధాన్యాల సాగును పెంచాలని నిపుణులు సూచిస్తున్నారు. ఇది రైతులకు ఆదాయం పెంచడమే కాక ప్రజల ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని చెబుతున్నారు. గ్రామాలు ఒకప్పుడు ఆరోగ్యకరమైన జీవన విధానానికి ప్రతీకగా నిలిచాయి. ఆ సహజత్వాన్ని మళ్లీ తిరిగి తెచ్చుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతో ఉంది. ఆహారం కేవలం ఆకలి తీర్చేదిగా కాక ఆరోగ్యాన్ని కాపాడేదిగా ఉండాలి. పాతకాలపు సహజ ఆహారాల విలువను గుర్తించి మళ్లీ వాటి వైపు అడుగులు వేస్తేనే భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించగలుగుతాం.

## నేడు యాదగిరిగుట్టకు సిఎం రేవంత్

**వేద పాఠశాలకు భూమిపూజ**

హైదరాబాద్,మే22 తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. వేద పాఠశాలకు భూమిపూజ, లక్ష్మీనరసింహస్వామి దర్శనం చేసుకోనున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన షెడ్యూల్ విడుదలైంది. శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ బేగంపేట నుంచి హెలికాప్టర్‌లో యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి బయలుదేరుతారు. అనంతరం 9:15 గంటలకు ప్రతిపాదిత వేద పాఠశాల స్థలానికి చేరుకుంటారు. 9:15 నుంచి 9:45 మధ్య వేద పాఠశాలకు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొంటారు. సరిగ్గా ఉదయం 9:37 గంటలకు ఎస్ఎల్ఎన్ఎస్‌డీ వేద పాఠశాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. 9:50కు వేద పాఠశాల స్థలం నుంచి లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి బయలుదేరుతారు రేవంత్ రెడ్డి. 10 గంటలకు దేవాలయానికి చేరుకుంటారు. 10 నుంచి 10:30 వరకూ స్వామివారిని దర్శించుకుంటారు. 10:30కు ప్రెసిడెన్షియల్ సూట్‌కు బయలుదేరి 10:40కి అక్కడికి చేరుకుంటారు. దయం 10:40 నుంచి 11 గంటల వరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విశ్రాంతి తీసుకుంటారు. 11 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి 11:10కి హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అనంతరం 11:15కు యాదగిరిగుట్ట నుంచి హైదరాబాద్‌కు తిరుగు పయనమవుతారు.

## హైదరాబాద్ లో టెస్లా ఇవి కార్ల షోరూం

**మంత్రి శ్రీధర్ బాబుతో కంపెనీ ప్రతినిధుల భేటీ**

హైదరాబాద్,మే22: ఇవి వాహనాల దిగ్గజ సంస్థ టెస్లా త్వరలో హైదారాబాద్‌లో విక్రయ, సేవల కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చింది. శుక్రవారం నాడు ఆ సంస్థ ఇండియా ప్రతినిధులను ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో బేటీ అయిన సందర్భంగా తాము ఇక్కడ అమ్మకాలు ప్రారంభించేందుకు ఆసక్తితో ఉన్నటు వెల్లడించారు. విద్యుత్తు వాహనాలు, ఇంటెలిజెంట్ మొబిలిటీ వ్యవస్థలకు అవసరమైన అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఎకోసిస్టంను తెలంగాణాలో అభివృద్ధి చేసినట్టు ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ సందర్భంగా తెలిపారు. సెమీ కండక్టర్ డిజైన్, ఆటోమొబైల్ సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డీప్ టెక్నాలజీ రంగాలకు ప్రధాన కేంద్రంగా రాష్ట్రం ఎదిగిందని చెప్పారు. హైదరాబాద్ లో టెస్లా విద్యుత్తు వాహనాల సేల్స్, సర్వీసు సెంటర్లను ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన టెస్లా ఇండియా జనరల్ మేనేజర్ శరద్ అగర్వాల్, లీడ్ పబ్లిక్ పాలసీ, బిజినెస్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ రజత్ లను శ్రీధర్ బాబు ప్రత్యేకంగా అభినందించారు. టెస్లా ఇప్పటి వరకు దేశంలో నాలుగు సేల్స్ షోరూంలను ఏర్పాటు చేయగా తదుపరి కేంద్రంగా హైదరాబాద్ ను ఎంపిక చేసుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేసారు. టెస్లా కేవలం ఇవి కార్ల కంపెనీ మాత్రమే కాదని, ఎలక్ట్రిక్ వాహనాల సాఫ్ట్‌వేర్, సెమీకండక్టర్లు, కృత్రిమ మేధస్సు (ఏఐ), రోబోటిక్స్, బ్యాటరీ టెక్నాలజీలు, అధునాతన తయారీ రంగాల్లో నూతన ఆవిష్కరణలను పరిచయం చేసిన సంస్థగా ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు.

## సంత్ సేవాలాల్ కార్పోరేషన్ ఏర్పాటు చేయండి

**సిఎంను కలిసి విన్నవించిన లంబాడా ప్రతినిధులు**

హైదరాబాద్,మే22 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని జూబ్లీహిల్స్ నివాసంలో లంబాడ ప్రజాప్రతినిధులు కలిశారు. లంబాడీల ఆధ్యాత్మిక గురువు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ పేరుతో 'సంత్ సేవాలాల్ కార్పొరేషన్' ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి ప్రత్యేక హోదా కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సీఎంను కలిసిన వారిలో ఎంపీ బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్, ఎమ్మెల్యేలు మురళీ నాయక్, రాందాస్ నాయక్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ , అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, తెలంగాణా గిరిజన డెవలప్మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ ఉన్నారు.

## డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్ అరెస్ట్

**ఎసిబి సోదాల్లో భారీగా ఆస్తుల గుర్తింపు**

హైదరాబాద్,మే22 మేడ్చల్ మల్కాజిగిరి డిప్యూటీ కలెక్టర్ వంశీమోహన్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. ఉదయం నుంచి ఆయన కార్యాలయం సహా మరో 11 ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. బంధువులు, స్నేహితులు, బినామీల ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వంశీమోహన్‌కు సంబంధించిన భారీ ఆస్తులను గుర్తించారు. తనిఖీల్లో రూ.4.46 కోట్ల విలువైన 19 ఓపెన్ ప్లాట్లు, రూ.1.12 కోట్ల విలువగల 3 ఇళ్లను వనస్థలిపురం, మణికొండ, మజీద్‌కొండ ప్రాంతాల్లో.. ఇబ్రహీంపట్నం పరిధిలోని నార పల్లి వద్ద 2 ఎకరాల్లో ఫాంహౌస్ ఉన్నట్లు గుర్తించారు. శేరిలింగంపల్లి, ఇతర ప్రాంతాల్లో ఆర్డీవోగా పనిచేసిన వంశీమోహన్.. భారీగా ప్రభుత్వ భూములను సొంతం చేసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అబ్దుల్లాపూర్‌మెట్, పిగ్లీపురంలో 8 ఎకరాలు ఆక్రమించినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నారు. భూములను తన మామ పేరుతో రిజిస్ట్రేషన్ చేయించి.. ఆ తర్వాత రియల్టర్‌కు ధారాదత్తం చేసినట్టు అధికారులు గుర్తించారు. ఓ రియల్టర్ నుంచి 10 ఎ÷-లాట్లు గిఫ్ట్ డీడ్ చేయించుకున్నట్టు ఏసీబీ గుర్తించింది.

## ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం

**కలెక్టరేట్ ముందు రైతుల ధర్నా**

మెదక్,మే22 ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ శుక్రవారం మెదక్ కలెక్టర్ కార్యాలయం ఎదుట హవేలి ఘనపూర్ మండలంలోని కొత్తపల్లి రైతులు ధర్నా చేపట్టారు. దీంతో మెదక్ -ఎల్కతుర్తి జాతీయ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ప్రతి ఏటా తమ గ్రామంలో 80 లారీల ధాన్యం కొనుగోళు జరుగుతాయని, ప్రస్తుతం 20 లారీల ధాన్యం బస్తాలు మాత్రమే తరలించినట్లు వారు తెలిపారు. ఇంకా 60 లారీల ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేసి తరలిస్తారని రైతులు వాపోయారు. అనంతరం అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న మెదక్ గ్రామీణ, హవేలి ఘనపూర్ మండలం ఎస్సైలు లింగం, సత్యనారాయణ, హవేలి ఘనపూర్ తహసీల్దార్ సింధురేణుక అక్కడికి చేరుకుని రైతులకు సర్దిచెప్పడంతో వారు ధర్నా విరమించారు.

THARANGALU DAILY NEWS
శనివారం, 23 మే, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

# పెద్ది నుంచి హెల్లల్లల్లో..
# సాంగ్ ప్రోమో విడుదల




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' పై రోజురోజుకీ అంచనాలు మరింత పెరుగుతున్నాయి. గ్రామీణ నేపథ్యంతో రూపొందుతున్న ఈ క్రీడా ప్రధాన కథా చిత్రం కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి సంబంధించిన ప్రచార కార్యక్రమాలను చిత్రబృందం వేగవంతం చేసింది. రేపు భోపాల్‌లో భారీ స్థాయిలో సంగీత వేడుక జరగనున్న నేపథ్యంలో చిత్రబృందం అభిమానులకు సర్‌ప్రైజ్ ఇచ్చింది. సినిమాలోని ప్రత్యేక గీతం 'హెల్లల్లలో' అనే పాటకి సంబంధించిన ప్రోమో విడుదల చేశారు. ఇందులో రామ్ చరణ్, శృతి హాసన్ స్టెప్పులకి ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇచ్చాయి. ఫుల్ సాంగ్ మార్చి 23న రానుంది. ఈ పాటకు ప్రముఖ గేయరచయిత అనంత శ్రీరామ్ సాహిత్యం అందించగా, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన సంగీత దర్శకుడు ఏ.ఆర్. రెహమాన్ సంగీతాన్ని సమకూర్చారు. ఆయన సంగీతం అంటేనే ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన ఆసక్తి ఉంటుంది. అందులోనూ ఇది ప్రత్యేక గీతం కావడంతో ఈ పాటపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. రేపు జరగనున్న సంగీత వేడుకలో ఈ పాటను అధికారికంగా విడుదల చేయనున్నారు. ఈ పాటలో ఇంకో కథానాయిక కూడా కనిపించనున్నట్లు సామాజిక మాధ్యమాల్లో చర్చ నడుస్తోంది. అయితే ఆమె ఎవరు అన్న విషయం మాత్రం చిత్రబృందం ఇంకా రహస్యంగానే ఉంచింది. దీంతో అభిమానుల్లో ఉత్కంఠ మరింత పెరిగింది. భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రం వచ్చే ఏడాది జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రంలో శివరాజ్ కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ, దివ్యేందు శర్మ తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ నిర్మిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నాయి. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న ఈ చిత్రం ఇప్పుడు ప్రత్యేక గీతం వార్తతో మరింత చర్చనీయాంశంగా మారింది.



# సూర్య కరుప్పు..రికార్డు కలెక్షన్లు

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య అభిమానులు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న భారీ కంబ్యాక్ ఎట్టకేలకు నిజమైంది. గత కొంతకాలంగా సరైన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ కోసం ఎదురుచూస్తున్న సూర్యకు తాజాగా వచ్చిన 'కరుప్పు' చిత్రం ఆ లోటును పూర్తిగా తీర్చేసినట్టు కనిపిస్తోంది. తెలుగులో 'వీర భద్రుడు' పేరుతో విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన మొదటి వారం ముగిసేలోపే ఈ సినిమా రికార్డు స్థాయి కలెక్షన్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సాధారణంగా పెద్ద సినిమాలు మొదటి వారంలో భారీ వసూళ్లు నమోదు చేయడం కొత్త విషయం కాదు. కానీ 'కరుప్పు' సాధించిన నంబర్లు మాత్రం ఇప్పుడు కోలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారాయి. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం ఈ చిత్రం కేవలం ఏడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.200 కోట్ల మార్క్‌ను దాటేసి మొత్తం రూ.207 కోట్ల గ్రాస్ వసూలు చేసింది. దీంతో ఇది సూర్య కెరీర్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాల్లో అత్యంత వేగంగా భారీ వసూళ్లు సాధించిన సినిమాగా నిలిచిందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు సూర్య కెరీర్‌లో ఎన్నో హిట్ చిత్రాలు వచ్చినా, ఈ స్థాయిలో భారీ ఓపెనింగ్స్‌తో పాటు స్థిరమైన వసూళ్లు రావడం అభిమానులను మరింత ఆనందంలో ముంచెత్తుతోంది. ముఖ్యంగా తమిళనాడులో సినిమా అద్భుతమైన రన్ కొనసాగిస్తుండగా, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళతో పాటు ఓవర్సీస్ మార్కెట్లలో కూడా మంచి స్పందన లభిస్తోంది. వీకెండ్ తర్వాత కూడా వసూళ్లు బలంగా కొనసాగడం సినిమాకు ఉన్న బలమైన మౌత్ టాక్‌ను సూచిస్తోంది. ఇప్పుడు ట్రేడ్ విశ్లేషకుల దృష్టి మొత్తం సినిమా తదుపరి లక్ష్యంపై పడింది. ప్రస్తుతం 'కరుప్పు' రూ.300 కోట్ల గ్రాస్ మార్క్ వైపు దూసుకెళ్తోందని వారు అంచనా వేస్తున్నారు. ఇదే స్పీడ్ కొనసాగితే సూర్య కెరీర్‌లోనే కాదు, కోలీవుడ్‌లో కూడా మరో భారీ గ్రాసర్‌గా ఈ చిత్రం చరిత్ర సృష్టించే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ చిత్రానికి దర్శకుడు ఆర్జే బాలాజీ దర్శకత్వం వహించగా, సంగీత దర్శకుడు సాయి అభ్యంకర్ సంగీతం అందించారు.

# కంగనా మెడలో నల్లపూసల గొలుసు

### మరోమారు వార్తల్లో కంగనా రనౌత్



బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ నటి, రాజకీయ నాయకురాలు కంగనా రనౌత్ మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. అయితే ఈసారి ఆమె సినిమా, రాజకీయ వ్యాఖ్యలు లేదా వివాదాల కారణంగా కాదు. ఒక చిన్న వీడియో క్లిప్ కారణంగా ఆమె పేరు సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లోకి వచ్చింది. గురువారం సాయంత్రం నుంచి కంగనాకు సంబంధించిన ఓ వీడియో ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతుండగా, అది అభిమానులను ఆశ్చర్యానికి గురి చేసింది. వైరల్ అవుతున్న ఆ వీడియోలో కంగనా తన వ్యక్తిగత భద్రతా సిబ్బందితో కలిసి ఒక ప్రాంతం నుంచి బయటకు వస్తూ కనిపించింది. ఆమె ఎప్పటిలాగే సింపుల్‌గా, హుందాగా కనిపించినప్పటికీ అందరి దృష్టిని ఆకర్షించిన అంశం మాత్రం ఆమె మెడలో కనిపించిన నల్లపూసల గొలుసు ఇప్పుడు చర్చకు దారితీసింది. సాధారణంగా హిందూ సంప్రదాయంలో వివాహిత మహిళలు ధరించే ఈ మంగళసూత్రం కంగనా మెడలో కనిపించడంతో నెటిజన్లు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు.కంగనా ఇప్పటివరకు తన పెళ్లికి సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. అంతేకాకుండా గతంలో కూడా ఆమె తన వ్యక్తిగత జీవితాన్ని చాలా ప్రైవేట్‌గా ఉంచారు. ఈ నేపథ్యంలో అకస్మాత్తుగా మంగళసూత్రంతో కనిపించడం ఇప్పుడు అనేక ప్రశ్నలకు దారితీసింది. వీడియో సోషల్ మీడియా ఎ÷–లాట్ ఫామ్‌లలో వైరల్ కావడంతో కామెంట్ల వరద మొదలైంది. 'కంగనా ఎవరికీ చెప్పకుండా పెళ్లి చేసుకుందా?', 'సీక్రెట్ వెడ్డింగ్ జరిగిపోయిందా?', 'మెడలో ఉన్న మంగళసూత్రం వెనుక అసలు కారణం ఏమిటి?' అంటూ నెటిజన్లు వరుస ప్రశ్నలు వేస్తున్నారు. మరికొందరు మాత్రం ఇది ఏదైనా సినిమా షూటింగ్ కోసం లేదా ఫోటోషూట్‌లో భాగంగా ధరించి ఉండొచ్చని అభిప్రాయపడుతున్నారు.

# వినాయక చవితికి జైలర్-2 ?




'టైగర్ కా హుకుం'.. అంటూ ముత్తువేల్ పాండియన్‌గా మరోమారు బాక్సాఫీస్ బరిలో సందడి చేయనున్నారు కథానాయకుడు రజనీకాంత్. ఆయన 'జైలర్'లో ఇదే పాత్రతో అందర్నీ అలరించిన సంగతి తెలిసిందే. ఇప్పుడీ విజయవంతమైన సినిమాకి కొనసాగింపుగా 'జైలర్ 2' సిద్ధమైంది. నెల్సన్ దిలీప్ కుమార్ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రాన్ని సన్‌పిక్చర్స్ సంస్థ నిర్మించింది. మోహన్‌లాల్, శివ రాజ్‌కుమార్ తదితరులు ప్రత్యేక పాత్రలు పోషించారు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమాని వినాయక చవితి సందర్భంగా సెప్టెంబరు రెండో వారంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని కోసం రెండు తేదీల్ని పరిశీలిస్తున్నట్లు తెలిసింది. దీనికి తగ్గట్లే ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్ని వేగవంతం చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే విడుదల తేదీపై అధికారిక ప్రకటన వెలువడే అవకాశముంది. ఈ యాక్షన్ థ్రిల్లర్ చిత్రానికి అనిరుధ్ సంగీతమందిస్తుండగా.. విజయ్ కార్తిక్ కన్నన్ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌కు ఐశ్వర్యారాయ్








సందడిగా జరిగే కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఐశ్వర్యారాయ్ ఎప్పుడూ హైలైట్‌గా నిలుస్తుంటారు. అయితే ఈసారి ఆమె ఈ వేడుకకు హాజరుకావడం లేదంటూ కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వీటికి చెక్ పెడుతూ ఈ బ్యూటీ తన కుమార్తెతో కలిసి ఫ్రాన్స్‌కు బయల్దేరారు. దీంతో కేన్స్‌లో చివరిరోజు ఐశ్వర్య సందడి చేయనున్నట్లు తెలుస్తోంది. ఒక ప్రముఖ బ్రాండ్ తరపున ప్రతి ఏటా కేన్స్ రెడ్ కార్పెట్‌పై హొయలొలికించే ఐశ్వర్య ఈసారి ప్రచార చిత్రాల్లో కనిపించకపోవడంతో రూమర్స్ మొదలయ్యాయి. ఆమెకు బదులుగా ఈసారి బాలీవుడ్ నటి అలియా వెళ్లారంటూ కథనాలు వచ్చాయి. దీంతో అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యారు. తాజాగా ఆమె ముంబయి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో వాళ్లు సంబరపడుతున్నారు. ఈసారి ఈ కేన్స్ క్వీన్ ఎలాంటి లుక్స్‌తో మెస్మరైజ్ చేయనున్నారో అని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటిసారి 2002లో కేన్స్‌కు వెళ్లిన ఐష్.. అప్పటినుంచి ప్రతి ఏడాది తన ప్రత్యేకమైన దుస్తులతో మెరుస్తూనే ఉన్నారు. గతేడాది కూడా భారతీయత ఉట్టిపడేలా చీరతో వచ్చిన ఆమె.. నుదుటిన సింధూరంతో అందరి దృష్టిని ఆకర్షించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు కేన్స్ వేదికగా తన లుక్‌తో మద్దతు ఇచ్చి సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలిచారు.

# ఓటిటిలోకి మోహన్ లాల్, మమ్ముట్టిల పేట్రియాట్



మలయాళ చిత్ర పరిశ్రమకు చెందిన ఇద్దరు అగ్ర కథానాయ కులు మమ్ముట్టి, మోహన్‌లాల్ కలిసి నటించిన భారీ మల్టీస్టారర్ స్పై యాక్షన్ థ్రిల్లర్ 'పేట్రియాట్' ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. మహేష్ నారాయణన్ దర్శకత్వం లో పొలిటికల్ అండ్ స్పై థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రం దేశవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ క్రమంలోనే థియేటర్లలో విడుదలైన కొన్ని వారాలకే ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్‌కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ5 ఈ చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకోగా.. జూన్ 5 నుంచి ఈ సినిమాను డిజిటల్ ఎ÷–లాట్‌ఫారమ్‌లో అందుబాటులోకి తీసుకురానున్నట్లు జీ5 వెల్లడించింది. మలయాళంతో పాటు తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి స్ట్రీమింగ్ కానుంది. మమ్ముట్టి, మోహన్‌లాల్ చాలా కాలం తర్వాత స్క్రీన్ షేర్ చేసుకోవడం ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవగా, ఇందులో ఫహాద్ ఫాజిల్ ప్రధాన విలన్ పాత్రలో నటించారు. నయనతార, కుంచాకో బోబన్, రేవతి వంటి భారీ తారాగణం కీలక పాత్రలు పోషించారు. నేషనల్ సెక్యూరిటీ, ప్రభుత్వ నిఘా నెట్‌వర్క్ మరియు అంతర్జాతీయ కుట్రల చుట్టూ సాగే ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామాను థియేటర్లలో మిస్ అయిన వారు జూన్ 5 నుండి జీ5లో వీక్షించవచ్చు.

# ఆదర్శకుటుంబంలో అతిథిగా?

వ్యక్తిగత జీవితంలోని ఒడిదుడుకుల కారణంగా దాదాపు మూడేళ్లుగా సినిమాలకు దూరమైంది తమిళ సొగసరి నివేదా పేతురాజ్. దుబాయ్‌కి చెందిన ఓ వ్యాపారవేత్తతో విఫల ప్రేమాయణం ఈ భామను మానసికంగా కుంగదీసిందని చెబుతారు. అందం, అభినయం కలబోసిన పాత్రల్లో తెలుగు ప్రేక్షకుల్ని మెప్పించిన ఈ భామ టాలీవుడ్‌లో పునరాగమనానికి సిద్ధమవుతున్నది. తాజా సమాచారం ప్రకారం వెంకటేష్ కథానాయకుడిగా త్రివిక్రమ్ దర్శకత్వంలో రూపొందుతున్న 'ఆదర్శకుటుంబం' చిత్రంలో నివేదా పేతురాజ్ అతిథి పాత్రలో నటించనున్నట్లు తెలిసింది.

ఈ సినిమాలో కథానాయికగా శ్రీనిధి శెట్టి నటిస్తుండగా..కీలకమైన అతిథి పాత్రలో నివేదా పేతురాజ్ కనిపించనుందని సమాచారం. త్వరలో 'ఆదర్శకుటుంబం' సెట్స్‌లోకి ఈ తమిళందం అడుగుపెట్టబోతున్నదట. అయితే ఈ వార్తలో నిజమెంతో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే. ఫ్యామిలీ ఎమోషన్స్‌కు థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌ను జోడించి తనదైన కామెడీ హంగులతో దర్శకుడు త్రివిక్రమ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.



# ఉప్పల్‌లో సన్‌రైజర్స్ జయభేరి..



### క్వాలిఫయర్ 1లో ఆర్సీబీ, గుజరాత్..!

భారీ విజయంతో క్వాలిఫయర్ 1 ఆడాలనుకున్న సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆశలపై ఆర్సీబీ నీళ్లు చల్లింది. ఉప్పల్‌లో 256 పరుగులు ఛేదనలో ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమివ్వగా.. కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) కీలక భాగస్వామ్యం నెలకొల్పాడు. సన్‌రైజర్స్ బౌలర్లు గొప్పగా రాణించినా ఆర్సీబీని 165లోపు కట్టడి చేయలేకపోయారు. దాంతో.. హైదరాబాద్ మూడో స్థానానికే పరిమితమైంది.

ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్‌కు బౌలర్లు భారీ స్కోర్ సమర్పించుకోగా.. ఆర్సీబీకి ఓపెనర్ వెంకటేశ్ అయ్యర్(44) అదిరే ఆరంభమిచ్చాడు. శివాంగ్ ఓవర్లో మూడు సిక్సర్లు, ఫోర్‌తో ఏకంగా 23 పరుగులు పిండుకున్నాడు. ప్రమాదకరంగా మారిన అయ్యర్‌ను మలింగ బోల్తా కొట్టించాడు. సిక్సర్‌కు యత్నించిన అయ్యర్ మిడాన్‌లో అభిషేక్ చేతికి చిక్కాడు. కాసేపటికే షకీబ్ ఓవర్లో కవర్స్‌లో ఆడిన విరాట్ కోహ్లీ(15) స్మరణ్ చేతికి చిక్కాడు. దాంతో. పవర్ ప్లేలో ఆర్సీబీ 2 వికెట్ల నష్టానికి 75 పరుగులు చేసింది. కీలక వికెట్లు పడడంతో పడిక్కల్, పటిదార్ ఇన్నింగ్స్ నిర్మించాలనుకున్నారు.

కానీ, పడిక్కల్‌ను ఔట్ చేసి రెండో వికెట్ సాధించాడు మలింగ. ఆ తర్వాత కృనాల్ పాండ్యా(41 నాటౌట్) జతగా పటిదార్(56) .. సన్‌రైజర్స్ క్వాలిఫయర్ 1 అవకాశాల్ని దెబ్బ తీయడమే లక్ష్యంగా ఆడాడు. పెద్ద షాట్లకు వెళ్లకుండావికెట్ కాపాడుకుంటూ స్ట్రయిక్ రొటేట్ చేశారు. పార్ట్ టైమ్ బౌలర్ హెడ్ ఓవర్లో పాటిదార్ పెద్ద షాట్ ఆడి బౌండరీ వద్ద చిక్కాడు. 55 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ జయభేరి మోగించింది.

### ఇషాన్, క్లాసెన్ దంచేయగా

క్వాలిఫయర్ 1 పై కన్నేసిన సన్‌రైజర్స్ హైదరాబాద్ టాపార్డర్ విధ్వంసంతో కొండంత స్కోర్ కొట్టింది. ఉప్పల్ స్టేడియంలో అభిషేక్ శర్మ(56) మెరుపు ఆరంభాన్నివ్వగా.. ఇషాన్ కిషన్(79), క్లాసెన్(51) జోడీ తర్ధ శతకాలతో ఆర్సీబీ బౌలర్ల భరతం పట్టింది. వీరిద్దరూ శతక భాగస్వామ్యం నెలకొల్పగా.. డెత్ ఓవర్లలో నితీశ్ రెడ్డి(29 నాటౌట్) సిక్సర్లతో రెచ్చిపోగా హైదరాబాద్ ప్రత్యర్థికి భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది.

## బీహార్‌కు ఓ జట్టు ఉండాల్సిందే

### వేదాంత ఛైర్మన్న అనిల్ అగర్వాల్

పాట్నా,మే22 ఐపీఎల్‌లో వైభవ్ సూర్యవంశీ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నాడు. బిహా ర్‌కు చెందిన ఈ 15 ఏళ్ల కుర్రాడు సంచలన ఆటతో ఆకట్టుకుం టున్నాడు. ఇలాంటి ఆటగాడు వచ్చిన బిహార్‌కూ ఓ ఐపీఎల్ జట్టు ఉండాలని బిలియనీర్ అనిల్ అగర్వాల్ వెల్లడించారు. భారత్‌లోనే అతిపెద్ద కార్పొరేట్ సంస్థల్లో ఒకటైన వేదాంతా గ్రూప్‌నకు ఆయన ఛైర్మన్. పట్నాలో 1954లో ఆయన జన్మించారు. సోషల్ మీడియా వేదికగా ఓ పోస్టు వైరల్‌గా మారింది. బిహార్ నుంచి అద్భుతమైన క్రికెటర్లు వస్తున్నారని అందులో పేర్కొన్నారు. 'ముంబయి ఇండియన్స్, చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్‌రైడర్స్ మాదిరిగా బిహార్ కూడా అద్భుతమైన జట్టును కలిగి ఉండటానికి అర్హత ఉందని మీకు అనిపించడం లేదా? బిహార్ గడ్డ ఎంతో మంది నాణ్యమైన క్రికెటర్లను దేశానికి అందించింది. పట్నాలో జన్మించిన ఇషాన్ కిషన్ వన్డేల్లో అత్యంత వేగవంతమైన డబుల్ సెంచరీ సాధించాడు. సమస్తిపుర్ నుంచి వచ్చిన వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ అరంగేట్రంలోనే రికార్డులు సృష్టించాడు. సకిబ్ హుస్సేన్ (ఎస్ఆర్‌హెచ్) గోపాల్‌గంజ్‌లోని ఓ సాధారణ కుటుంబానికి చెందిన ప్లేయర్. ఇలాంటివన్నీ చూసినప్పుడు నాకు ఒకటే అనిపించేది. ఎందుకు క్రికెట్‌లో బిహార్‌కు గుర్తింపు రావడం లేదు? బిహార్ యువత ప్రతి రంగంలోనూ రాణించేలా అవకాశాలు కల్పించడం. మన క్రీడాకారులకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ప్రోత్సాహం అందించేలా చేయడం నా చిరకాల స్వప్నం. బిహార్ నుంచి వచ్చే జట్టు ప్రపంచంలోనే అత్యుత్తమ జట్టుగా నిలుస్తుందన్న పూర్తి విశ్వాసం నాకుంది' అని అనిల్ అగర్వాల్ పోస్టు పెట్టారు. నాలుగేళ్ల కిందట రెండు ఫ్రాంచైజీలు అదనంగా వచ్చిన సంగతి తెలిసిందే. లఖ్‌నవూ సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ అడుగు పెట్టాయి. ఇప్పటికే ఐపీఎల్ మార్కెట్ విలువ భారీగా ఉంది. దీంతో కొత్త ఫ్రాంచైజీలకు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల నుంచి ఒకటి, నార్త్ ఈస్ట్ రాష్ట్రాల నుంచి ఒక ఫ్రాంచైజీకి అనుమతి ఇవ్వాలని పలువురు కోరారు. ఇప్పుడు బిహార్‌కు చెందిన బిలియనీర్ నేరుగా రంగంలోకి దిగడంతో ఐపీఎల్ మేనేజ్‌మెంట్ ఏం చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది.

# ఐపీఎల్‌లో 'ధోనీ స్కామ్'..



### అభిమానులను పిచ్చోళ్లను చేసిన సీఎస్కే..!

ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఎంఎస్ ధోనీ (మీా ఇష్ట్రశీఅఱ) ఆటకోసం నిరీక్షించిన అభిమానులకు నిరాశే మిగిలింది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించడంతో ధోనీ ఆడుతాడనే ఆశ కూడా ఆవిరైంది. అయితే.. సీజన్ ఆసాంతం మహా భాయ్ ఫిట్‌నెస్‌పై, 'ఇదుగో వస్తుండు.. వచ్చే మ్యాచ్‌లో ఆడే అవకాశముంది' అని అభిమానులను మభ్యపెట్టిన సీఎస్కే యాజమాన్యంపై మాజీ ఆటగాడు క్రిష్ణమాచారి శ్రీకాంత్ మండిపడ్డాడు. పంతొమ్మిదో సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ధోనీ స్కామ్‌కు తెర తీసిందని ఆయన తీవ్రంగా విమర్శించాడు.లెజెండరీ క్రికెటర్ ఎంఎస్ ధోనీ ఐపీఎల్ పంతొమ్మిదో సీజన్‌లో ఒక్కటంటే ఒక్క మ్యాచ్ ఆడలేదు. గాయం నుంచి కోలుకుంటున్న ధోనీ త్వరలోనే ఫిట్‌నెస్ సాధిస్తాడని, లీగ్ దశ చివర్లో ఆడుతాడని చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్, కోచ్ చెప్పిన మాటలన్నీ అబద్దాలని అభిమానులు గ్రహించారు. ఈ విషయంపై మాజీ ఆటగాడు కృష్ణమాచారి శ్రీకాంత్ స్పందిస్తూ 'ధోనీ స్కామ్'కు సీఎస్కే తెర తీసిందని విమర్శించాడు. 'సీజన్ ఆరంభం నుంచి ధోనీ గురించి కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్, కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్‌లు ప్రతిసారి అబద్ధాలు చెబుతూ వచ్చారు. మొదట కాలి గాయంతో ధోనీ బాధ పడుతున్నాడని, అతడు త్వరలోనే జట్టుతో కలవాలని కోరుకుంటున్నామని చెప్పారు. ధోనీ తర్వాతి మ్యాచ్‌కు అందుబాటులో ఉంటాడని చెపాక్‌లో చివరి మ్యాచ్ టాస్ సందర్భంగా గైక్వాడ్ తెలిపాడు. ఆ మ్యాచ్‌కు ముందు నెట్స్‌లో ధోనీ ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను సీఎస్కే తమ ఎక్స్ ఖాతాలో పెట్టింది. దాంతో, తాలా కచ్చితంగా సన్‌రైజర్స్‌తో ఆడుతాడని అభిమానులు గంపెడు ఆశలతో మైదానానికి పోటెత్తారు. కానీ, మళ్లీ వారికి నిరాశే మిగిలింది' అని శ్రీకాంత్ యూట్యూబ్ ఛానెల్లో ఆగ్రహం వ్యక్తం చేశాడు.

### నిజాలు చెప్పాల్సింది

నిజానికి ధోనీని ఎవరూ మిస్ అవ్వడం లేదని పేర్కొన్న శ్రీకాం త్ దిగ్గజ ఆటగాడి గురించి సరైన సమాచారం ఇవ్వాల్సిన యాజమాన్యం అభిమానుల మనోభావా లతో ఆడుకుందని విమర్శించాడు. 'నిజం చెప్పాలంటే ధోనీని ఎవరూ మిస్ కావడం లేదు. ధోనీని ఆడించాలని ఎవరూ కోరడం లేదు. ఎందుకంటే ఐపీఎల్‌లో ధోనీ శకం ముగిసింది.

ఐపీఎల్ దిగ్గజ ఆటగాళ్లలో ధోనీ ఒకడు. గొప్ప కెప్టెన్ కూడా. కాబట్టి.. చెన్నై యాజమాన్యం అతడి గురించి నిజాలు చెప్పాల్సింది. కానీ, సీజన్ ఆసాంతం ఇదుగో వస్తున్నాడు అంటూ సీఎస్కే ఫ్రాంచైజీ కోట్లాది మంది అభిమానులను పిచ్చోళ్లను చేసింది' అని శ్రీకాంత్ అసహనంతో రగిలిపోయాడు.



## ఐపిఎల్‌కు విజయ్ శంకర్ టాటా



ముంబై,మే22 టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ విజయ్ శంకర్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. దేశీయ క్రికెట్‌తో పాటు ఐపీఎల్‌కు కూడా వీడ్కోలు పలుకుతున్నట్లు శుక్రవారం అధికారికంగా ప్రకటించాడు. ఇన్నాళ్లు తనకు మద్దతుగా నిలిచిన బీసీసీఐ, ఫ్యాన్స్, భారత క్రికెట్ జట్టుకు ధన్యవాదాలు తెలిపాడు. కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించాడు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. 'క్రికెటే నా జీవితం. పదేళ్ల వయసులో మొదలైన క్రికెట్ ప్రయాణం 25 ఏళ్ల తర్వాత ఈ స్థాయికి చేరింది. టీమిండియాలో ఆడే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడం నా జీవితంలోనే అత్యంత గర్వకారణమైన క్షణం' అని పేర్కొన్నాడు. దేశవాళీ క్రికెట్‌లో తమిళనాడు తరఫున విజయ్ శంకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌తో పాటు, మీడియం పేస్ బౌలింగ్‌తో జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు. ఈ నిలకడైన ఆటతీరే అతడికి జాతీయ జట్టులో చోటు సంపాందించి పెట్టింది. 2018లో శ్రీలంకలో జరిగిన నిదహాస్ ట్రోఫీ ద్వారా అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన శంకర్.. ఆ తర్వాత వన్డేల్లోనూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. విజయ్ శంకర్ తన క్రికెట్ కెరీర్‌లో 12 వన్డేలు, 9 టీ20 మ్యాచ్‌ల్లో ప్రాతినిధ్యం వహించాడు.విజయ్ శంకర్ కెరీర్‌లో అత్యంత కీలకమైన ఘట్టం 2019 వన్డే ప్రపంచ కప్. అప్పట్లో అద్భుతమైన ఫామ్‌లో ఉన్న అంబటి రాయుడును పక్కన పెట్టి మరీ సెలక్టర్లు విజయ్ శంకర్‌ను ప్రపంచ కప్ జట్టులోకి ఎంపిక చేశారు. ఆ సమయంలో చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్.. అతడిని 'త్రీ డైమెన్షనల్' ప్లేయర్‌గా అభివర్ణించాడు. అప్పట్లో ఆ మాట క్రీడా వర్గాల్లో పెద్ద సంచలనంగా మారింది.

ఆ టోర్నీలో విజయ్ పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో వేసిన తొలి బంతికే వికెట్ తీసి రికార్డు సృష్టించాడు. అయితే ఆ తర్వాత కాలి వేలి గాయం కారణంగా టోర్నీ మధ్యలోనే నిష్క్రమించాల్సి వచ్చింది. ఆ తర్వాత జాతీయ జట్టులోనూ చోటు కోల్పోయాడు. ఐపీఎల్‌లో విజయ్ శంకర్ చెన్నై సూపర్ కింగ్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్, గుజరాత్ టైటాన్స్ జట్లకు ప్రాతినిధ్యం వహించాడు. ముఖ్యంగా గుజరాత్ టైటాన్స్ జట్టు టైటిల్ గెలవడంలో, తర్వాతి సీజన్‌లో రన్నరప్‌గా నిలవడంలో విజయ్ శంకర్ కీలక పాత్ర పోషించాడు. ఆఖరిగా సీఎస్కే తరఫున ప్రాతినిధ్యం వహించాడు. కాగా ఈ సీజన్‌లో అతడిని ఎవరూ కొనుగోలు చేయలేదు. దేశీయ క్రికెట్‌లో కూడా విజయ్ శంకర్ ప్రదర్శన ఆకట్టుకునేలా సాగింది. 77 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌ల్లో 4,253 పరుగులు, 13 సెంచరీలు నమోదు చేయడంతో పాటు 43 వికెట్లు పడగొట్టాడు. లిస్ట్-ఏ, టీ20 ఫార్మాట్లలోనూ బ్యాట్, బంతితో తన ముద్ర వేశాడు. ఇప్పుడు అతని కొత్త ప్రయాణం ఎలా ఉండబోతోందో చూడాల్సి ఉంది.

## ఫిట్ నెస్ ఉన్నంత వరకు రోహిత్, కోహ్లీ ఆడాలి : కిరణ్ మోరే



హైదరాబాద్ : ఇండియన్ క్రికెట్ లెజెండ్స్ విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ తమ ఫామ్, ఫిట్‌నెస్ నిలబెట్టుకున్నంత కాలం అంతర్జాతీయ క్రికెట్‌లో ఆడాలని మాజీ భారత మాజీ క్రికెటర్, చీఫ్ సెలెక్టర్ కిరణ్ మోర్ ఆకాంక్షించారు. వారిద్దరిని బలవంతంగా రిటైర్ చేయించే ఆలోచన సరైంది కాదన్నారు. పరుగులు చేస్తున్నంత కాలం వారిని కొనసాగిండచం ఉత్తమం అని పేర్కొన్నారు. గాజియాబాద్‌లో జరుగుతున్న 'బియాండ్ రీచ్ ప్రీమియర్ లీగ్' (దీ=ూా) ట్రయల్స్ సందర్భంగా కిరణ్ మోరే మీడియాతో మాట్లాడారు. రోకోకు ఇప్పటికి విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని గుర్తు చేశారు. వీరిద్దరూ కలసి ఆడటం చూడటానికి ఎంతో బాగుంటుందని చెప్పారు.

వీరి రిటైర్మెంట్ పై ఎలాంటి చర్చలు చేయొద్దని సూచించారు. సచిన్ పదవీ విరమణ చేసినప్పుడు నా కళ్లలో నీళ్లు వచ్చాయి. ఈ ఇద్దరూ ఆట నుండి వైదొలిగినప్పుడు కూడా,వారి లోటు తీవ్రంగా బాధిస్తుందన్నారు. ఆ సమయం వచ్చినప్పుడు రిటైర్మెంట్ నిర్ణయాన్ని తీసుకొనే సమర్థత వారికుందన్నారు. భవిష్యత్‌లో వైభవ్ సూర్యవంశీతో భారత్ గొప్ప కీర్తి లభిస్తుందన్నారు.

కాగా, 311 వన్డే మ్యాచ్‌లలోవిరాట్ 299 ఇన్నింగ్స్‌లలో 58.71 సగటుతో 14,797 పరుగులు సాధించాడు. ఇందులో 54 శతకాలు, 77 అర్ధశతకాలు ఉన్నాయి, అలాగే అతని అత్యధిక స్కోరు 183. గతేడాది13 వన్డేలలో 65.10 సగటుతో 651 పరుగులు సాధించి, మూడు శతకాలు, నాలుగు అర్ధశతకాలు నమోదు చేశాడు. 2026లో, అతను మూడు ఇన్నింగ్స్‌లలో 80.00 సగటుతో, 105కి పైగా స్ట్రైక్ రేట్‌తో 240 పరుగులు చేశాడు.

మరోవైపు ఐపీఎల్‌లో కోహ్లీ తన ఆటతీరును అద్భుతమైన న ా ధ ం ు ు ఽ ి వెరుగుపరుచుకుంటూనే ఉన్నాడు. ఇప్పటికే ప్లేఆఫ్స్‌కు చేరుకున్న =జదీ తరపున ఆడుతూ 13 ఇన్నింగ్స్‌లలో 54.20 సగటుతో మొత్తం 542 పరుగులు సాధించాడు. ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలతో పాటు తన కెరీర్‌లోనే అత్యధికమైన 164.74 స్ట్రైక్ రేట్‌ను నమోదు చేసి, 'ఆరెంజ్ క్యాప్' రేసులో కొనసాగుతున్నాడు. రోహిత్ 282 వన్డేలలో 274 ఇన్నింగ్స్‌లలో 48.84 సగటుతో మొత్తం 11,577 పరుగులు సాధించాడు. ఇందులో 33 శతకాలు, 61 అర్ధశతకాలు ఉన్నాయి. 264 అత్యధిక వ్యక్తిగత స్కోర్.